17 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
22 సోమవారం, జులై 2024 పేజీలు: 08

# కన్నుల పండుగగా జగదభి రాముని పౌర్ణమి కళ్యాణం



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : రెండవ అయోధ్యగా పేరుపొందిన ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు టీటీడీ పర్యవేక్షణలో కన్నుల పండుగగా శ్రీ సీతా రామ కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయమంతా నిర్వాహకులు మామిడి తోరణాలతో తీర్చిదిద్దారు. అనంతరం అర్చకులు శ్రీ సీతారామ ఉత్సవమూర్తులను దేదీప్యమానంగా అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను గావించారు. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో విశ్వక్సేనుని ఆరాధన

# గండికోటకు ప్రపంచ స్థాయి పర్యాటక శోభను తెస్తాం

**గండి కోటను సందర్శించిన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**

**స్వదేశీ దర్శన్2.0 ప్రాజెక్ట్ ప్రపోజల్ లేఔట్లను పరిశీలించారు**



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : చారిత్రక నిర్మాణమైన గండికోటకు ప్రపంచస్థాయి పర్యాటక శోభను తీసుకొస్తామని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ అన్నారు. ఆదివారం జమ్మలమడుగు మండల పరిధిలో గండికోటను ఆర్డీవో శ్రీనివాసులు, స్వదేశీ దర్శన్2.0 ప్రాజెక్టు అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ సందర్శించారు. మొదటగా జిల్లా కలెక్టర్ గండికోటలోని జుమా మసీదును పరిశీలించారు. ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ సభ్యులు ఆయనకు గండికోట చారిత్రక నేపథ్య విశేషాలను తెలియజేశారు అనంతరం ఆయన ధాన్యాగారాన్ని , సందర్శించి అక్కడ నుంచి గండికోటలోని వ్యూ పాయింట్ వద్ద గల గండికోట లోయ,ఎర్ర కోనేరును పరిశీలించారు. మాధవరాయ దేవాలయాన్ని సందర్శించి,రోప్ వే పాయింట్‌ను పరిశీలించారు. అనంతరం గుర్రపు శాలల ప్రదేశాన్ని, టెంట్ ఏరియా, పార్కింగ్ ప్రాంతాలను పరిశించారు.అక్కడ వున్న సందర్శకులతో, పిల్లలతో మాట్లాడారు. గండికోట అభివృద్ధి కోసం తయారుచేసిన 4లో




**సందు దొరికితే దున్నేయడమే**

**అందిన కాడికి కబ్జా చేసేందుకు ప్రయత్నాలు**

**ప్రభుత్వాలు మారినా ఆగని కబ్జాలు..**

**ప్రభుత్వ భూముల సొంత సొత్తులా**

**భావిస్తున్న కబ్జా రాయుళ్లు..**

**ప్రేక్షక పాత్రలో అధికార యంత్రాంగం..**

4 లో

మీకు భూమి లేదా ,,,ఏమి బాధ పడకండి , ఏ పార్టీ అధికారంలో అంటే ఆ పార్టీ నాయకుడి అసిస్సులు మీకు ఉంటే చాలు మీరు భూ స్వాములు అయినట్టే.ఎక్కడ ఈ ఆఫర్ అనుకుంటున్నారా అదేనండి రైల్వే కోడూరు నియోజకవర్గం లో భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన పుల్లంపేట మండలంలో ఇక్కడ దున్నే వాడిదే భూమి. ఆక్రమించుకున్న వాడిదే ప్రభుత్వ భూమి. గత ప్రభుత్వం లో మెజార్టీ భూములు స్వాహా అయితే కొత్త ప్రభుత్వం లో మిగిలిన భూముల స్వాహాకు చక చక పనులు చేస్తున్నారు.

# 21 మందిని పేపర్లపైనే పుట్టించారు

**జిల్లా ఉన్నతాధికారులతో కలిసి లోకాయుక్తకు తప్పుడు నివేదికలు**

**కబ్జాదారుల అక్రమాలకు పరాకాష్ట - పైరవీలు చేయడంలో వారే దిట్ట**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఒక్క తప్పుడు మరణ ధృవీకరణ పత్రాన్ని రద్దు కానివ్వకుండా చూసేందుకు అన్నమయ్య జిల్లా ఉన్నతాధికారులు ఎంత సాహసం చేశారో తెలిస్తే ఎవరైనా సరే నోళ్లు వెళ్లబెట్టాల్సిందే! ఇంతకీ ఆ సాహసం ఏంటంటే కేవలం ఒక పేరు మీద (ఆ మనిషి పుట్టనే లేదు) ఇచ్చిన డెత్ సర్టిఫికెట్టును రద్దు కానివ్వకుండా చూడ్డానికి ఆ పేరుకు 21 పేర్లు జోడించి వంశవృక్షం తయారు చేసి లోకాయుక్తకు నివేదిక పంపించారు. దీని కథా కమామీషు ఏంటంటే. బ్రిటీష్ హయాంలో రాజంపేట మండలం తాళ్లపాక గ్రామానికి వీఎం(రెడ్డి)గా గోపుగారి తిరుమల రెడ్డి అనే ఆయన ఉండేవాడు. ఆయనకు పిచ్చిరెడ్డి అనే కుమారుడు కూడా ఉండేవాడు. ఈ పిచ్చిరెడ్డి మరణానంతరం ఆయన పేరిట ఉన్న కొన్ని ఆస్తులను ఆ గ్రామానికి చెందిన బడాబాబులు పాతికేళ్ల కిందటే తప్పుడు పత్రాలతో కొట్టేశారు. అంతటితో ఊరుకోకుండా 2012లో మరో 75 సెంట్లు కొట్టేయాలని చూశారు. అయితే ఇక్కడ 7లో

# జోరుగా సాగుతున్న మట్కా

**వీధికొకరుగా మట్కా బీటర్లు**

**ప్రొద్దుటూరులోనే నిర్వాహకులు... ఇదీ ఆదాయవనరేనా...**

**పోలీసులకు సంబంధమేలేని వ్యవహారమా..**

ప్రొద్దుటూరు: (క్రైమ్), మేజర్‌న్యూస్ : మనిషి పతనానికి జూదం, స్త్రీవ్యామోహం,మద్యపానం కారణమం టారు. వాటిలో మొదటిస్థానం జూదనిదే. కురుక్షేత్ర సం గ్రామం జూధంతోనే ప్రారంభమై లక్షలమంది ని పొట్టనపెట్టుకుంది... అందుకే అందరూ జూదానికి దూ రంగా ఉండమంటారు. కఠినంగా ఉండాల్సిన పోలీసులు కూడ సంబంధమే లేనట్లుగా వ్యహరిస్తుందడంతో బీటర్లు,నిర్వాహకులు ఎక్కువయ్యారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఆ వివరలోకి వెళితే...గత 40-50 ఏండ్లుగా నిరంతరాయంగా నాకు అడ్డేలేదంటూ మట్కా ఒక్కటే నిలబడిపోయింది. ఎంతోమంది ఆర్థికంగా పతనమైన,ఏదో ఒకరోజు తగులుతుందని మట్కా రాస్తూనే ఉన్నారు. వీధికొకరు బీటరుంటే స్థానికులే నిర్వహకులయ్యారు. గతంలో ముంబై నుండి మట్కా నిర్వహణ జరుగుతూ ఉండేది. ఇప్పుడు స్థానికులే బీరల్లు, నిర్వాహకులయ్యారు. 1 రూపాయికి 80 రూపాయలు వస్తాయన్న ఆశతో చాలామంది ఈజూదంవైపు మొగ్గుజుపుతున్నారు. ఈ మధ్యకాలంలో నిర్వహణ ఎక్కువైంది. నిర్వాహకులే పదుల సంఖ్యలో ఉంటే, బీటర్లు వందల సంఖ్యలో ఉన్నారన్న వాస్తవం పోలీసులకు తెలియదా అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. యువత క్రికెట్ బెట్టింగ్, మధ్యవయస్కులు మట్కా. ఈ జూదంతో కాపురలు నాశనమౌతున్నాయని మహిళలు పడే ఆవేదనను అర్థం చేసుకొని, అరికట్టాల్సిన పోలీసులు తమ బాధ్యతను గుర్తుంచుకోవాలని పలువురు కోరుతున్నారు.

# 24న బ్రౌన్ కేంద్రంలో డ్రోన్‌వర్క్ షాప్



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: ఏపి ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కడప జిల్లా శాఖ, ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు సంయుక్తంగా స్థానిక ఎర్ర ముక్క పల్లెలోని సిపి బ్రౌన్ గ్రంథాలయంలో ఈనెల 24వతేదీ ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 వరకు ప్రముఖ డ్రోన్ ఫ్యాకల్టీ అశోక్‌చే డ్రోన్ వర్క్‌షాపు నిర్వహించబడుతుందని రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పద్మప్రియ చంద్రారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ అవకాశాన్ని డ్రోన్ ఆపరేటర్లందరూ వినియోగించుకోవాలని కోరారు ఈ వర్క్‌షాప్‌లో డ్రోన్ సర్వే 3డి మ్యాపింగ్, డ్రోన్ మ్యాపింగ్ వ్యాపార అవకాశాలు అన్న అంశం ఉంటుందని తెలిపారు, మద్దతు ఉన్న నమూనాలు మొదలైన వాటిపై పరిచయం ఉంటుందని చెప్పారు.

# వ్యాక్సిన్ వికటించి ఖైదీలకు అస్వస్థత



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : వ్యాక్సిన్ వికటించి ఇద్దరు రిమాండు ఖైదీలు అస్వస్థతకు గురై స్థానిక జిల్లా ఆసుపత్రిలో చేరారు. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె స్పెషల్ సబ్ జైలులో రిమాండ్‌లో ఉంటున్న ఇద్దరు ఖైదీలు వాసు, పవన్‌కుమార్ గురువారం సాయంత్రం సబ్‌జైలు డా.రాధిక ఆదేశాలతో బిసిజి వ్యాక్సిన్ వేయించుకున్నారు. వ్యాక్సిన్‌తో పాటు వారు ఇచ్చిన మందులు వాడారు. వ్యాక్సిన్ వికటించి ఖైదీలు వాసు, పవన్‌కుమార్ ఇద్దరూ అస్వస్థతకు గురయ్యారు. వెంటనే బాదితులను జైలు సిబ్బంది స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించగా కోలుకుంటున్నారు.

# చైతన్య సేవా సంస్థ సేవలు ప్రశంసనీయం

## సెరికల్చర్ రిటైర్డ్ డైరెక్టర్‌రెడ్డివారి దయానందరెడ్డి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు ప్రశంసనీయమని సెరికల్చర్ రిటైర్డ్ డైరెక్టర్ రెడ్డి వారి దయానంద రెడ్డి కితాబునిచ్చారు.ఆదివారం అయినా వారి కుటుంబ సభ్యులతో కలిసి చైతన్య సంస్థను సందర్శించారు.రెడ్డివారి దయానంద రెడ్డి వారి మనవడు మాయక్ రెండవ పుట్టినరోజు సంద ర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు రూ.7 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్బంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణచరణ్ మాట్లాడుతూ దయానందరెడ్డికి వారి మనవడు మాయక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేస్తూ వీరి కుటుంబసభ్యులు గతంలో కూడా చాలా అన్నధాన కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. చైతన్య సంస్థకు వారి కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ కంచైర్మన్ ఎం.పి. ఆనందన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణ చరణ్, ట్రెజరర్ పట్నం గిరిజమ్మాల్ చిన్నారులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



రాజంపేట, మేజర్ న్యూస్ శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు గురుపౌర్ణమి సందర్భంగా రాజంపేటలోని వైబియన్ పల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేకపూజలు అభిషేకాలు వడమాల పూజ ఆకు పూజ నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు అప్పలాచారి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

# నిరుపేద అర్చక పురోహితులకు ఇళ్లస్థలాలు మంజూరు చేస్తాం

## మదనపల్లె ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హామీ



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం, ఎన్జీఓ హోం నందు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాకి మదనపల్లె పెన్షనర్ అసోసియేషన్ మరియు ఎన్జీఓ సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎన్జీఓ అధ్యక్షుడు ఎం.నరసింహ రెడ్డి, పెన్షనర్స్ సంఘ అధ్యక్షుడు బీ.టీ.నరసింహులు మాట్లాడుతూ పెన్షనర్లు గత ప్రభుత్వ హయాంలో పడిన ఇబ్బందులను గురించి వివరించారు. దీనిపై ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా బదులిస్తూ ఈ ప్రభుత్వంలో అటువంటి పరిస్థితులు జరగకుండా చూసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారన్నారు.ఎన్డిఏ ప్రభుత్వం పెన్షనర్లతో స్నేహపూర్వకంగా మెలగుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తారన్నారు. అందుకోసం పెన్షనర్లు ప్రభుత్వానికి సహకరిస్తూ తగుసూచనలు, సలహాలు చేయాలని కోరారు. పెన్షనర్లలో వివిధశాఖలలో, వివిధ హోదాలలో పనిచేసిన వారున్నారని వారి సలహాలు, సూచనలు ఎంతో విలువైనవన్నారు. ఎలాగైతే వివిధ రకాల పూలతో కట్టుబడిన పూలమాల ఎంత మనోహరంగా తయారవుతుందో వివిధ శాఖలలో పనిచేసి పదవీ విరమణ చేసిన వారు పెన్షనర్లని ఆయన అభివర్ణించారు. అటువంటి పెన్షనర్ల సంఘానికి భవన నిర్మాణము కొరకు స్థలాన్ని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పెన్షనర్ మరియు అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య మాజీ అధ్యక్షుడు మునిగోటి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ మదనపల్లెలో పేదరికం అనుభవిస్తూ అర్చక పురోహితం చేస్తున్న బ్రాహ్మణ కుటుంబీకులు ఒక అర్చక పురోహిత అగ్రహారం ఏర్పాటుకు కృషి చేస్తున్నందులకు, గతంలో మునిగోటి శ్రీనివాస శర్మ అడిగిన పెన్షనర్స్ ఎమ్మెల్సీ పదవీ సాధన కొరకు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద అంశాన్ని లేవనెత్తి పెన్షనర్ ఎమ్మెల్సీ సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఎన్జీఓ సంఘ సభ్యులు, పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గురువులకు వందనం

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలంలోని చిలమకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1990-1991లో పదో తరగతి విద్యార్థులు పాసైన తర్వాత ఏదో ఒక సందర్భంలో కలిసిన వాళ్ళు కొంత మంది ఉంటే, మరి కొంతమంది విద్య, ఉపాధి, వివాహం ఇతర కారణాలతో ఎక్కడెక్కడికో వెళ్ళి స్థిర పడటం జరిగిందని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎండిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో భాగంగా ఒక్కొక్కరుగా పరిచయం చేసుకుంటూ వారు చేస్తున్న పనిని ఉంటున్న ఊర్లను పరిచయం చేసుకుంటూ, 33 ఏళ్ళ క్రితం మన పాఠశాలలో గడిపిన ఆనంద కరమైన క్షణాలను, మిగిలిన మధురానుభూతులు, ఆత్మీయ పలకరింపులు, ఉపాధ్యాయుల వాత్సల్యం, మరుపురానివి, అజారామరణమైనవి అవి గుర్తు చేయడానికి మన స్నేహితులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలు పంచు కోవడం ఆనందదాయకమని పూర్వ విద్యార్థినిలు అన్నారు. 33 సంవత్సరాల అనంతరం అందరూ కలుసుకోవడంతో పూర్వ జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఆనందించారు. అనంతరం ఒకరిని ఒకరు ఆప్యా యంగా పలకరిస్తూ చక్కటి విందును అందరూ బుజించి ఆనందంగా గడి పారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల విద్యార్థులతో పాటు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ప్రస్తుత ఉపాధ్యాయులకు దుస్సలవా, పూలమాలతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు.

# వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట నగర పంచాయతీలో వెలసి వున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా సాయి బాబాకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆదివారం ఆల యంలో షిర్డీ సాయిబాబా, దత్తాత్రేయునికి విశేషాలంకరణ చేసి, పుష్పాభిషేకం, సాయి బాబాకు పాలాభిషేకం, విభూతి అభిషేకం, కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# రైల్వేస్టేషన్లో వసతులు పెంచాలి

## రైల్వే కన్సల్టింగ్ సభ్యుల నివేదిక



జమ్మలమడుగు, మేజర్ న్యూస్: జమ్మలమడుగు రైల్వే స్టేషన్లో వసతులు మెరుగు పరచాలని, ప్రయాణికులకు సౌకర్యాలు పెంచాలని రైల్వే కన్సల్టింగ్ మెంబర్లు జిల్లా రైల్వే కమర్షియల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్, స్టేషన్‌మేనేజర్ సీతా రామయ్యలకు నివేదించారు. ప్రయాణీకులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, టాయిలెట్ వసతులు కల్పించాలని, ప్లాట్‌ఫార్మ్ లెవెల్ సక్రమంగా వుండేలా చర్యలు తీసుకోవాలని నివేదించారు. ఎర్రగుంట్ల-నంద్యాల ట్రైన్‌ను కాచిగూడ-చంగాల్పట్టు నడపాలని, ట్రైన్ రాకపోకల డిస్ప్లే బోర్డ్, రైల్ ఆగ మన అనౌన్స్మెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. రైల్వేస్టేషన్ ఊరికి దూరంగా ఉండడం వల్ల రైల్వేస్టేషన్ నుంచి పట్టణంలోకి వచ్చే దారిలో కిలోమీటర్‌కు ఒక సిసి కెమెరా ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలన్నారు. స్టేషన్ నుంచి పట్టణం వరకు రోడ్డు సౌకర్యం మెరుగు పరచాలని, రైల్వే ఎంక్వైరీ ఫోన్ నెంబర్ ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో కన్సల్టింగ్ మెంబర్లు తాలూకా అధ్యక్షులు సిజే. కొండయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పాములే టి.మైలవరం మండల అధ్యక్షులు నగళ్ళపాటి శ్రీనివాసులు, మైలవరం మండల కార్యదర్శి రాజేష్, జమ్మలమడుగు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కొండయ్య, కల్లుట్ల రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# బీహార్‌ను తలపిస్తోన్న ఆంధ్రప్రదేశ్

## మాజీ ఎమ్మెల్యే కొరముట్ల




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ 40 రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అరాచకాలు బీహార్ లా తయారైందని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి 40 రోజుల్లో రాష్ట్రాన్ని హత్య రాజకీయాలతో అటుడికిస్తుందని ఆయన అన్నారు. పలువురు కూటమి నాయకులు సోషల్ మీడియా మాధ్యమాలలో మహిళలను కించపరుస్తూ పోస్టింగులు పెడుతున్నారని అది మంచి పద్ధతి కాదని ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఆయన హితవు పలికారు. దేశంలో మునుపెన్నడూ లేని విధంగా అధికారంలోకి వచ్చిన 40 రోజుల్లోనే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అదే కూటమి ప్రభుత్వమే అని ఆయన విమర్శించారు. ఉచిత ఇసుక అన్నారు చెరతులు వర్తిస్తాయి అంటున్నారు. ప్రభుత్వంలో ఐదు యూనిట్లు 18000 ఉంటే నేడు 23000గా ఉందని ఆయన అన్నారు. సంక్షేమం అభివృద్ధిని గాలికి వదిలేసి వైసిపి నాయకుల కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిందని ఈ ధమనకాండకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజ రెడ్డి, సిహెచ్ రమేష్, భరత్, కరిముల్లా, రత్తయ్య, నాగరాజా, బండారు మల్లీ, మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికెన్‌లో పురుగులు... ఖంగుదిన్న కొనుగోలుదారుడు

**ఫుడ్ కార్పొరేషన్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని వినతి**



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన ఓబులవారిపల్లి లో వైకోట రోడ్డులో ఉన్న పాత వడ్ల మిషన్ స్వీట్ అంగడి వద్ద ఉన్న చికెన్ షాపులో వినియోగదారుడు చికెన్ కొనడంతో ఆ చికెన్‌లో పురుగులు ఉండడంతో ఒక్కసారిగా వినియోగదారులు అవాక్కయ్యారు చికెన్ యజమానులు పాచి పోయిన కాలం చెల్లిన చికెన్‌లను ఫ్రిజ్లో ఉంచి విక్రయిస్తుండడంతో పురుగులు దర్శనమిస్తున్నాయని వినియోగదారులు వాపోతున్నారు ఇలాగే ఫుడ్‌పాయిజన్ అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు సంబంధిత ఫుడ్‌ఇన్స్పెక్షన్ అధికారులు అప్పుడప్పుడు పరిశీ లన చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు



రాజంపేట,మేజర్ న్యూస్ పట్టణ పరిధిలోని మన్నూరులో గల శ్రీ గోదా మహాలక్ష్మి సమేత ఐరావత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం వేడుకలు ఘనంగా జరిగాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచా ర్యులు గంగనపల్లి వెంకటరమణ, హైమవతి దంపతులు తమ పిల్లలు జగతి, జాగృతీ ల పుట్టిన రోజైన గురుపౌర్ణమి సందర్భంగా ఈరోజు ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, అలంకరణలు, పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసా దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగనపల్లి వెంకటరమణ గురు పౌర్ణి మ ప్రాధాన్యతను వివరిస్తూ తల్లి తండ్రి తర్వాత గురువుకు అధిక ప్రాధాన్యం ఇచ్చే భారతీయ హైందవ సంస్కృతీ సంప్రదాయాలు నేటి యువతకు అను సరణీయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చక స్వాములు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిని ఆశ్రమంలో చేర్పించిన ఎస్ఐ



యర్రగుంట్ల మేజర్ న్యూస్ నగరంలో వృద్దురాలు ఆకలితో దీన స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న ఎస్ఐ భాస్కర్ రెడ్డి ఆమె ఆకలి తీర్చడమే కాకుం డా, తిప్పులూరు గ్రామంలో ఉండే ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ వృద్ధాశ్రమ నిర్వహికుడు ఎద్దుల నాగేంద్రకు చరవాణి ద్వారా విషయం తెలిపి తన సిబ్బందితో కలిసి ఆశ్రమానికి చేర్పించారు. మానవత్వం చాటుకున్న ఎస్ఐ భాస్కర్ రెడ్డిని పట్టణ ప్రజలు ప్రశంసించారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో పంతగాని



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో ఆదివారం స్థానిక సాయిబాబా దేవాలయం నందు గురు పౌర్ణమి వేడుకల్లో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ముఖ్యంగా స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చక్కటి ఏర్పాట్లు ఆలయ నిర్వహణ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహ ప్రసాద్ పూజల్లో పాల్గొని బాబా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గౌరవ మాన్యశ్రీ చంద్రబాబునాయుడు పరిపాలన సుభక్షంగా ఉండాలని మనసారా బాబాను వేడుకున్నట్లు పంతగాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి దినేష్ నాయుడు, చిగురుపాటి శంకర, రమణ, హరి, లోకేష్ తోపాటు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొని పంతగాని నరసింహ ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

# పార్టీ బలోపేతమే మన లక్ష్యం

యల్లటూరు శ్రీనివాసరాజు



రాజంపేట,మేజర్ న్యూస్ : జనసేన పార్టీ బలోపేతమే మనందరి లక్ష్యమని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు అన్నారు. ఆదివారం రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం యల్లటూరు భవన్ నందు పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ అన్ని మండలాల నాయకులు, జనసైనికుల ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు భరోసా కల్పించాలి, వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలి, వారికి ఏదైనా ప్రమాదం జరిగితే అండగా ఉండాలి అనే ఉద్దేశ్యంతో దేశంలో తొలిసారిగా జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. అదిష్టానం ఆదేశానుసారం ఒక్కో నియోజక వర్గంలో కనీసం 10 వేల సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో రాజంపేట నియోజక వర్గంలోని అన్ని మండల నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పద్మశాలి అధ్యక్షులుగా దొంతు శివయ్య




పుల్లంపేట,మేజర్ న్యూస్ పద్మశాలి రైల్వే కోడూరు అధ్యక్షులుగా దొంతు శివయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం కోడూరు నియోజక వర్గం పద్మశాలి కులం సమావేశం పుల్లంపేట ఎస్‌బివిడి సభ ప్రాంగణంలో జరిగినది. ఈ సమావేశమునకు గౌరవ అధ్యక్షులుగా ఎస్‌బివిడి విద్యాసంస్థల ఛైర్మెన్ నూకల శ్రీరాములు గౌరవ అధ్యక్షులుగా సమావేశం ప్రారంభించారు. ముందుగా సమావేశములో రైల్వేకోడూరు నియోజకవర్గం పద్మశాలి అధ్యక్షులుగా దొంతు శివయ్యను ఎన్నుకున్నారు. దీనికి మద్దతుగా శివపార్వతి, ప్రత్యూష, శాంతి నికేతన్ స్కూల్ అధినేతలు బాబు, నరేంద్ర, శ్రీనువాసులు కుల సభ్యులు నారాయణ, రామకృష్ణ, శివ, సారథి, యల్లయ్య, వినోద్, నరేం ద్ర, రాజా, శ్రీహరి, బాలాజీ, బోగా నరసయ్య, నూకాల రమణ (గ్యాష్), బాబాయ్, భీమిశెట్టి నారాయణ, బాలకృష్ణ అందరూ ఆమోదము తెలపడం జరిగినది. ఈ సమావేశంలో కుల సభ్యులు మాట్లాడుతూ చలో విజయవాడ కార్యక్రమం గురించి నియోజకవర్గంలో ఉన్న 5 మండలంలో ఉన్న కుల బంధువులు కలసి 100 వాహనాలకు కు తగ్గకుండా అందరము కలసి చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేద్దామని సభను ఉద్దేశించి ప్రతిజ్ఞ చేయడం జరిగినది. సలాహాదారులుగా డాక్టర్ చలమయ్యని ఎన్నుకోవడం జరిగినది.

# దివ్యాంగులకు దుస్తులు వితరణ



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డు లోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో స్వర్గీయ రామ తులశమ్మ 21వ వర్ధంతిని పురస్కరించుకొని డా"రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక సంస్మరణ కార్యక్రమంలో ఆయన తన సతీమణి హరితతో కలిసి రామతులశమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం 30 మంది దివ్యాంగులకు దుస్తులను వారిచేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్రారెడ్డి దంపతులను వికలాంగుల నెట్ వర్క్ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తన మాతృమూర్తి జ్ఞాపకార్థం దివ్యాంగులకు చేయూతనందించిన డాక్టర్ రవీంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. రవీంద్రారెడ్డి, సతీమణి హరిత, వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, కార్యవర్గ సభ్యులు గంగయ్య, సిద్ధారెడ్డి, సాయి, మహమ్మద్ వలి పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం



కమలాపురం మేజర్ న్యూస్ రక్తదానం మరొకరికి ప్రాణదానమని డాక్టర్ తేజశ్రీ తెలిపారు, ఆదివారం రక్తస్తవాలు భాగంగా కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య కరంగా ఉండే యువత రక్తదానం చేయొచ్చు అని రక్తదానం చేయడం వల్ల పాత కణాలు పోయి కొత్త కణాలు రావడంతో ఎంతో ఆరోగ్య కరంగా ఉంటామని అన్నారు, స్వచ్ఛంద సేవా సంస్థలు నెహ్రూ యువ కేంద్ర సం యుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త వారోత్సవాల్లో భాగంగా రెండవరోజు కమలాపురం గవర్నమెంట్ హాస్పిటల్ నందు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు, ఏ ప్రయోగశాలలోనూ తయారు అవ్వనిది రక్తం మాత్రమే, అలాం టి రక్తాన్ని మనిషి మాత్రమే దానం చేయగలరని అన్నారు, మరో అతిథిగా విచ్చేసిన రిమ్స్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ ఇలా ఒక్కరోజు రెండు రోజులు రక్తదాన శిబిరాలు నిర్వహించకుండా ఒక మంచి సంకల్పంతో "రక్త వారోత్సవాల" పేరుతో వారం రోజులపాటు వరుసగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందదాయకమని తెలిపారు, అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మ ఇచ్చినవారు అవుతారని కొనియాడారు, అలాంటి పుణ్య కార్యంలో రక్తదానం చేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవా దాలు తెలిపారు, రక్తదానం చేయడం ద్వారా ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయని ఆ లాభాలను గురించి అవగాహన కలిగి రక్తదానం చేసేందుకు యువత నడుంబిగించాలి అని తెలిపారు. కార్యక్రమంలో మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్, జె.వి.వి.ఎస్ వ్యవస్థాపకుడు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ అశోక్ శ్రీకాంత్, సుధీర్, కాశి, కొండారెడ్డి, రిమ్స్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

# బిసి మహిళనని ఇపుడు గుర్తుకు వచ్చిందా?

**టిడిపి కౌన్సిలర్స్**



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మున్సిపల్ ఛైర్పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవికి తాను బిసి మహిళ అని ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని 5 వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్మన్ కు బిసి మహిళ అనే పదం కౌన్సిలా ఏర్పడిన దాదాపు 3 సంవత్సరాల తర్వాత గుర్తుకు రావడం బాధాకరమన్నారు. మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, వైస్ ఛైర్మన్ బంగారు మునిరెడ్డి, తదితర వైసీపీ నాయకులు ఎప్పుడైనా ఆమెను ఛైర్మన్ గా గౌరవించడం కానీ, ప్రోటోకాల్ పాటించడం కానీ చేశారా అని ప్రశ్నించారు. బిసి నాయకులు నందం సుబ్బయ్య హత్య జరిగిన సమయంలో, బిసి వైసిపి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ను బెదిరించిన సమయంలో కానీ ఆమె బిసి నాయకురాలని గుర్తు లేదా అని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలలో ఎక్కడైనా ముఖ్యమంత్రి ఫోటో మాత్రమే పెట్టాలని, మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే ల ఫోటోలు పెట్టరని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఫోటో రాష్ట్రంలో ఏ ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయలేదని, వైసీపీ వారు చెబుతున్న కడపలో కూడా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫోటోనే వుంది కాని, అప్పటి ఎమ్మెల్యే, డిప్యూటీ సిఎం అంజాద్ బాష ఫోటో లేదని వివరించారు. కావున వైసీపీ నాయకులు కేవలం అభివృద్ధి మీదనే దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మునీర్, గౌస్, 3 వ వార్డు మాజీ కౌన్సిలర్ జంబాపురం రామాంజనేయ రెడ్డి, టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

# రోడ్లపై ఎక్కడ గుంతలు అక్కడే

## ప్రజల ఇబ్బందులకు ఆర్‌అండ్‌బి అధికారులకు పట్టవా - సీపీఐ



కలసపాడు, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కలసపాడు మండలం లోని అధ్వాన పరిస్థితిలో కలసపాడు గిద్దలూరు రోడు ఉన్నదని సీపీఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ రోడ్లు పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు కలసపాడులో పురవీధుల్లో తిరిగి రోడ్లపైన వర్షపు నీరు నిలవడంతో విపరీతంగా దోమలు పెరిగి డెంగు మలేరియా లాంటి వ్యాధులు రావడం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, సచివాలయ అధికారులు చూసి చూడనట్టు మొద్దు నిద్రలో ఉన్నారని, వారు ఆగ్రహం వ్యక్తం చేశారు అలాగే పట్టణంలో ఆర్ అండ్ బి గిద్దలూరు మెయిన్ రోడ్డులో క్యాంటీ న్ రామయ్య ఇంటి వద్ద, కలసపాడులో జయరామిరెడ్డి ఇంటి వద్ద, సైమన్ సత్యబాబు , వీధిలో నీళ్ల రోడ్డుపైన నిలవడంతో మురికి దోమలు ఎక్కువగా రావడం జరిగింది. అలాగే డ్రైనేజీ కాలువలు పూర్తిగా అన్ని ప్రాంతాల్లో బ్లాక్ కావడం దీనివల్ల నీళ్లు పోకపోవడం ప్రజలకు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై మురికి చేరడంతో దోమల వలన ప్రజలకు రోగాలు, కుక్కల వలన ప్రజలకు కష్టాలు దీనిపైన పంచాయతీ అధికారులు, స్పందించి బ్లీచింగ్ ,ఫాగింగ్ , స్ప్రేయింగ్ చేయాలని, వెంటనే అధికారులు స్పందించి ఎక్కడి గుంతలు అక్కడ రోడ్లపుడ్చి, మరమ్మత్తులు కొనసాగించాలని వారు కోరారు లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, వలి, నారాయణ పాల్గొన్నారు.

# గండికోటకు ప్రపంచ స్థాయి పర్యాటక శోభను తెస్తాం

మొదటి పేజీ తరువాయి



ప్రపోజ్డ్ స్వదేశీ దర్శన్ 2.0 ప్రాజెక్టు లేఔట్లను అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఇందులో ముఖ్యంగా పర్యాటకులు ఇబ్బందులు పడకుండా కాలినడకన నడవడానికి పెడస్ట్రియల్ పాథ్ లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అడ్వెంచర్ యాక్టివిటీస్ తోపాటు చిన్న పిల్లలు ఆహ్లాదకరంగా ఆడుకునేందుకు చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా సందర్శకులను ఆకర్షించే గండిలోయ వ్యూ పాయింట్ వద్ద పకడ్బందీగా సేఫ్టీ రెయిలింగ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి క్యాంపెనింగ్ చేయడానికి వచ్చే పర్యాటకుల కోసం అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గండికోట లోని ప్రతి చారిత్రక నిర్మాణం వద్ద సైనేజ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ స్వదేశీ దర్శన్ ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేయనున్న ప్రపోజల్ ప్రాంతాలను కాలినడకన కలిగి తిరుగుతూ అన్ని ప్రదేశాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, స్వదేశీ దర్శన్ ప్రాజెక్ట్ అధికారి సాజిత్ ,జిల్లా పర్యాటక అధికారి రామ్ కుమార్, మైలవరం రిజర్వాయర్ ఏ ఈ గౌతంరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి



చెన్నూరు, మేజర్‌న్యూస్ : మండలంలో గురుపౌర్ణమి వేడుకలను ప్రజలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని శ్రీ సాయినాథ ఆలయాలలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకొని తమ ఇష్టదైవానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఉదయం 6 గంటలకు సుప్రభాతంతో వేడుకలు ప్రారంభమవగా మధ్యాహ్నం ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులు అందుకున్నారు. మంగళహారతి తరువాత ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ క్రీడా కారులు



పుల్లంపేట,మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు లో జరిగిన జూనియర్ సీనియర్ ఇన్విటేషన్ టైక్వాండో డిస్టిక్ లెవెల్ ఛాంపియన్షిప్ లో మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ భార్గవి, సెకండియర్ ఎంపీసీ చదువుతున్న రోహిత్ జూనియర్ విభాగంలో వైజాగ్ ఆగస్టులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతున్నామని,భవిష్యత్తు లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కోరారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



సుండుపల్లె, మేజర్ న్యూస్ : గురు పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రమైన సుండు పల్లెతో పాటు వివిధ గ్రామాల దేవాలయాలలో భక్తులు గురు పౌర్ణమి పూజల చేశారు. సుండుపల్లె, ఫించా రహదారిలో బైరాగుట్ట వద్ద వున్న సాయి బాబా ఆలయంలో పలువురు మహిళలు సాయి బాబా, దత్తాత్రేయ స్వాములకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు భజనలు చేశారు.ఆలయంలో మహిళలు గురు చరిత్ర, దత్త చాలీషా పఠనంతో పాటు అష్టోత్తర పూజా చేశారు.దత్తాత్రేయ స్వామి ఉత్సవ మూర్తి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రామనామాలతో గిరి ప్రదక్షణ



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఆషాడ మాస పౌర్ణమి సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తమ రాజు నేతృత్వంలో మండలానికి చెందిన రామభక్తులు ఆదివారం ఏకశిర నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం నుంచి 14 కిలోమీటర్లు గిరి ప్రదక్షణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ భక్తులు రామ నామాలు జపిస్తూ కాషాయ జెండాలు చేతబట్టి గిరి ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నేటి సభ్య సమాజంలో భక్తి భావనలు అడుగంటుతున్న సమయంలో కొందరైన భక్తి పారవశ్యంతో నడుంబిగించి రామ నామాన్ని ఎలుగెత్తి చాటుతూ ప్రతి ఒక్కరిని చైతన్యవంతులను చేయుచు హిందూ మతాన్ని సభ్య సమాజానికి ఎలుగెత్తి చాటాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతి మాసంలో వచ్చే పౌర్ణమి రోజు ఎంతో భక్తి పారవశ్యంతో గిరి ప్రదక్షణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి ముక్తిని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, మండల బిజెపి అధ్యక్షుడు బాలరాజు. శివరాజు, వేణుగోపాల రాజు, పాటూరు. గంగిరెడ్డి, అడ్వకేట్ సుధామణి, గుండ్రాతి. మహేశ్వరయ్య, ప్రతాప్ రెడ్డి, ఒంటిమిట్ట పోలీసు సిబ్బంది, మండలానికి చెందిన రామభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె సబ్ కలెక్టరుగా మేఘస్వరూప్



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె సబ్ కలెక్టరుగా మేఘస్వరూప్‌ను నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.ఇక్కడ ఆర్డీవోగా పనిచేస్తున్న హరిప్రసాద్ తిరిగి అనంతపురం జిల్లాకే బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికలకు మదనపల్లె ఆర్డీవోగా వచ్చిన హరిప్రసాద్ ఎన్నికల విధులను సజావుగా పూర్తి చేసి,అధికారుల మన్ననలు పొందారు.అయితే బదిలీల పక్రియలో భాగంగా అనంతపురం కార్పొరేషన్‌కు కమీషనరుగా పనిచేస్తున్న మేఘస్వరూప్ ఐఏఎస్‌ను మదనపల్లె సబ్ కలెక్టరుగా నియమించారు.

# కన్నుల పండుగగా జగదభి రాముని పౌర్ణమి కళ్యాణం

మొదటి పేజీ తరువాయి



,స్వస్తి పుణ్యావాచనము, స్వామివారికి నూతన యజ్ఞోపవీత ధారణ, కంకణ ధారణ, మధుపర్కము, స్వామి అమ్మవారి యొక్క వంశవృక్ష ప్రకరణము, జిలకర బెల్లం లగ్నం, మహా కలశపూజ మాంగల్య పూజ శ్రీ సూక్తం పురుష సూక్త ప్రకారంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ ఘడియలు సమీపిస్తూ ఉండడంతో శ్రీ కోదండ రామస్వామి పరమ పవిత్రమైన కరముల స్పర్శతో అమ్మవారి మెడలో భక్తుల సమక్షంలో అర్చకులు మాంగల్య దారణ గావించారు. సెలవు దినం కావడం చేత పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయానికి వచ్చి స్వామి వారి కళ్యాణంలో పాల్గొని తనివి తీరా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామ సంకీర్తనలతో మారు మోగింది.

# ఆర్జేడీ రాఘవరెడ్డి అనుచరులపై చర్యలు తీసుకోవాలి

## బీసీ సంఘాల ఐక్య వేదిక, సామాజిక న్యాయసమితి



సిద్ధవటం మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుని పైదాడికి పాల్పడి ఆర్జేడీ రాఘవ రెడ్డి అనుచరులపై చర్యలు తీసుకోవాలని స్థానిక సిద్ధవటం రోడ్డులోని బిసి ఉద్యో గుల సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశము జరిగింది. సమా వేశం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి. గురు మూర్తి, ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంకేబివిన్ ఆర్.సాగర్, బిసిఇ ఎఫ్ జిల్లా కన్వీనర్ కావేటి రమేష్ యాదవ్, సామాజిక న్యాయసమితి కన్వీనర్ శివరామయ్య టిడిపి బద్వేలు బిసి నాయకులు మాజీ సర్పంచ్ వెంకట రమణయ్య యాదవ్, బీసీఇఎఫ్ బద్వేలు అధ్యక్షులు మురళీకృష్ణ, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నాగార్జున, బిసి టెలికాం నాయకులు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మాట్లాడుతూ ఈనెల 18,19 తేదీలలో కడప జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో పూర్వ ఆర్జెడి వై.రాఘవరెడ్డిపై జరుగుతున్న ఎంక్వయిరీలో పాల్గొంటున్న బాధిత ఉపాధ్యాయులలో ఒకరైన వెలుగోటి వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయుడిని విచారణలో పాల్గొనకుండా అడ్డుకొని భౌతిక దాడులకు పాల్పడిన పూర్వఆర్జెడి అనుచరులు ఆదినారాయణరెడ్డి మంగంపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, శివకుమార్ రెడ్డి హెచ్ఎం మాసాపేట ఉన్నత పాఠశాల, నాగ మునిరెడ్డి డిసిఈబి సెక్రటరీ అన్నమయ్య జిల్లా, రామకృష్ణ హెచ్ఎం జడ్పీ హైస్కూల్ జాంబ్రపల్లె, వెంకటేష్ నాయక్ సుండుపల్లి మండల విద్యాశాఖ అధికారి పూర్వఆర్జేడి రాఘవరెడ్డికి మద్దతుగా ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వీరు ఉపాధ్యాయ జాతికే కళంకమని అన్నారు. సమాజంలో ఇలాంటి వారు ఉపాధ్యాయ వృత్తికే మాయనిమచ్చ అని తెలియజేశారు. వీరితో పాటు దాడులకు పాల్పడడానికి మూలకారకులు పూర్వ ఆర్జేడి రాఘవరెడ్డిపై శాఖా పరమైన చర్యలతో పాటు, దాడులకు పాల్పడిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారిపై అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి వారు తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఓబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంకెబివిన్ ఆర్ సాగర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి. గురుమూర్తి తెలియజేశారు.

# సాయిబాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించిన భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : గురుపౌర్ణమి పురస్కరించుకొని సాయి బాబాకు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం ముద్దనూరు రోడ్‌లో వెలసిన సాయిబాబా గుడిలోప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని రైతులు పంటలు బాగా పండించుకొని చల్లగా ఉండాలని ఆయన కోరుకున్నారు ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్కరు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి లేదా ఎమ్మెల్యే బాబాయి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. అనంతరం సాయిబాబు గుడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు సాయిబాబా కృపకు పాత్రులు కావాలని ఆయన కోరుకున్నారు

# చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాలి



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: జిల్లా చరిత్ర ను, వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇంటాక్ జిల్లా కన్వీనర్ మానస చిన్నపరెడ్డి అన్నారు ఆదివారం శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల పక్కన ఉన్న యూటిఎఫ్ కార్యాలయంలో బుద్ధిస్ట్ కల్చరల్ సొసైటీ అధ్యక్షులు పిళ్ళా కుమారస్వామి రూపొందించిన ఉమ్మడి కడప జిల్లా లో బౌద్ధ విహారాలు అన్న పుస్తకావిష్కరణ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా చిన్నపరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బౌద్ధ ఆనవాళ్లు అనేక చోట్ల ఉన్నాయని వాటిని రక్షించుకునేం దుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు అనంతరం పుస్తక సంపాదకులు పిళ్ళా కుమారస్వామి మాట్లాడుతూ జిల్లాలో ఖాజీపేట, పుష్పగిరి, పెద్ద ముడియం నందలూరు ప్రాంతాల్లో బౌద్ధ శిథిలాలు ఉన్నాయని అవి చరిత్ర కు అద్దం పడుతున్నాయని చెప్పారు డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పూర్వం రాయల సీమ ను రేనాడు అని పిలిచేవారని చెప్పారు బుద్ధుడు నడయాడిన స్థలాలు, స్తూపాలు సీమ వ్యాప్తంగా అనేకం ఉన్నాయని చెప్పారు ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రీనివాసులు,ఇంటాక్ సభ్యురాలు రాణి, లోక్ సత్తా పార్టీ క్రిష్ణ, లెనిన్ ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# పత్తి సాగులో రైతులకు తగ్గిన ఆసక్తి

## మందగించిన విత్తనాల కొనుగోలు



రాజుపాళెం,మేజర్ న్యూస్: ఈ సీజన్లో విస్తారంగా సాగు చేయాల్సిన పత్తి పంట రైతులు పెద్దగా ఆసక్తి కనబడటం లేదు. గత రెండు రోజుల క్రితం కురిసిన ఓ మోస్తారు వర్షానికి కొంతమంది రైతులు ఈ పంటను సాగు చేస్తు న్నారు. పంట సాగులో అనుకున్న మేర దిగుబడులు రైతులు సాధించలేక పోతున్నారు. గతంలో పత్తిలో మంచి లాభాలు అందుకున్న రైతాంగానికి పెరిగిన పెట్టుబడులు విపరీతమైన పురుగుమందులు పిచికారి చేయాల్సి వస్తుండడంతో పంట సాగులో ఆసక్తి తగ్గిపోయింది అనుకున్న ధరలు రాకపోవడంతో వేల ఎకరాల ప్రతి సాగు వందల ఎకరాలకు పరిమితమైంది ఈ ప్రాంతంలో పత్తి పంట సాగు చేసేందుకు ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపేవారు బీటీ రకం పత్తి విత్తనాలను పంట సాగుకు ముందే కొనుగోలు చేసేవారు. ప్రొద్దుటూరు కేంద్రంగా పురుగుమందుల దుకాణాల్లో గతంలో పత్తి విత్తనాల విక్రయాలు కోట్లలో జరిగేవి. కొన్ని రకాల బీటీపత్తి విత్తనాలు దొరకక బ్లాక్ లో ఎక్కువ ధరకు రైతులు కొనుగోలు చేసేవారు.వంట సాగు చేసే రైతులు కూడా తగ్గిపోవడంతో పత్తి విత్తనాల కొనుగోలు వ్యాపారాలు కూడా పడిపోయాయి. రెండు రోజులుగా మండల కేంద్రమైన రాజుపాళెం, వెంగళాయపల్లె గ్రామాల్లో అక్కడక్కడ రైతులు పత్తి విత్తనాలను నాటుతున్నారు. ఇంకొన్ని గ్రామాల్లో కూడా పత్తి సాగు చేసే అవకాశాలు ఉన్నాయి సేద్య పనులు చేసినాక భూమి లో పూర్తి పదును లేకపోయినా ప్రస్తుతం నాటిన పత్తి విత్తనాలకు వారం పది రోజుల్లో వర్షాలు వస్తాయనే ఆశాభావంతో రైతులు ఈ పంట సాగు చేస్తు న్నారు. సాధారణ,నల్ల రేగడి నేలల్లో ఈ పంట సాగు చేస్తారు. ఎక్కువ కాల పరిమితిలో సాగయ్యే పత్తి పంట కన్నా తక్కువ కాల వ్యవధిలో పండే పంట సాగులపైనే రైతులు ఆసక్తి కనబరుస్తుండడంతో ఈ పంట సాగు తగ్గుముఖం పట్టింది. పత్తి పంటకు బదులుగా తక్కువ కాల పరిమితిలో దిగుబడులు వచ్చే మినుము పంట సాగుపై చాలామంది రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. అనుకున్న సమయానికి వర్షాలు పడితే సెప్టెంబర్‌లో సాగు చేస్తారు. మెట్ట ప్రాంతంలో ఎక్కువ విస్తీర్ణంలో రబీలో శనగ పంట సాగు అవుతోంది. ఎక్కువగా వర్షాలపైనే పంట సాగులో రైతులు ఆధారపడి ఉన్నారు.

# సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు



బద్వేలు మేజర్ న్యూస్ బద్వేల్ పట్టణంలోని తెలుగంగ కాలనీ సమీపంలో ఉన్న దత్త సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు సాయినామస్మరణతో ఆలయాలు మార్మోగాయి, భక్తులు భక్తి శ్రద్ధలతో సాయినాథుడికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకారంతో సాయినాథుడు భక్తులకు దర్శనమిచ్చారు తెల్లవారుజామున 5 గంటల నుండి విశ్లేషసంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శనార్థం ఆలయాలకు బారులు తీరారు సాయి నామస్మరణతో ఆలయాల చుట్టూ పరిసరాలు మార్మోగాయి ఆలయ నిర్వహణ కులైనోబుల్ విద్యాసంస్థ అధినేత శంకర్‌రెడ్డి భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు అధికసంఖ్యలో రక్తదాన శిబిరాలలో రక్తం ఇవ్వడం జరిగింది రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న మరొకరికి జీవితాన్ని కాపాడిన వారుతారని వారన్నారు ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాద విస్తరణ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో సాయిభక్తులు పాల్గొనడం వలన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహకులు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

# వేమలూరులో పీర్ల నిమజ్జనం

## పాల్గొన్న బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితిష్ రెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామంలో మొహరం పండుగను ఘనంగా ఐదు రోజులు పాటు గ్రామస్తులు జరుపు కున్నారు ఆదివారం పీర్ల నిమజ్జనం సందర్భంగా ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్‌రెడ్డి పీర్ల నిమజ్జన కార్యక్రమానికి వేమలూరు గ్రామంలోకి ఆదివారం విచ్చేశారు రితిష్‌రెడ్డి పీర్ల కొట్టం దగ్గర ఏర్పాటుచేసిన పీర్లను దర్శించుకున్నారు ఈ సందర్భంగా రితిష్‌రెడ్డి మాట్లాడుతూ సూర్య అన్నకు వేమలూరు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. కార్య క్రమంలో రైల్వే కాంట్రాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, నందగోపాల్ రెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, అమర్నాథ్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, టిడిపి యువనాయకుడు గురు ప్రసాద్‌రెడ్డి, సురగంగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జై కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఋషికేశవ, వెంకటసుబ్బారెడ్డి, నరసింహ, ఈశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సిపిఎం శేషారెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# సాయి బాబా గుడిలో ప్రత్యేక పూజలు



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: గురుపౌర్ణమిని పురస్క రించుకుని ఊటుకూరు పరిధిలో ఉన్న సాయిబాబా గుడిలో ఆది వారం మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురుపౌర్ణమి రోజున ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం చేయడం జరుగుతుందని చెప్పారు ఇందులో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పాల్గొన్నారు

# కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

## సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా ఏఐసి అన్నమయ్య జిల్లా కన్వీనర్ దాసరి జయచంద్ర అధ్యక్షతన ఓబులవారిపల్లి మండలంలో మధ్యాహ్నం భోజన కార్మికులు స్కూల్ ఆయాలు నూతన మండల కమిటీ ముక్క వారిపల్లి స్కూల్ ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా లక్ష్మీకర్ రెడ్డి మండల కార్యదర్శిగా బి. జయలక్ష్మి కోశాధికారిగా ఎస్.షఫీ ఉపా ధ్యక్షులు ఎం.నరసమ్మ సహాయ కార్యదర్శి లత సి.రామసుబ్బమ్మ డి.గంగాదేవి పి.అరుణ సి.రామసుబ్బమ్మ మొదలగు సభ్యులతో నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ దాసరి జయ చంద్ర మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు 23సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీలను నడుపుచున్నారు వీరికి ఇప్పటికీ సరైన గుర్తింపులేదని ఇప్పటి వరకు పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ఛార్జీలు పెంచలేదు చాలీచాలని వేతనాలు మెస్చార్జిలతో ఏజెన్సీలను నడప లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య వంటకార్మికులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా గురు పౌర్ణమి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : గురువులను, ఉపాధ్యాయులను, పెద్దలను పూజించే రోజును గురు పౌర్ణమి లేదా వ్యాస పౌర్ణమి అని పిలుస్తారు. హిందువులు ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున గురుపౌర్ణమి జరుపుకుంటారు. ఈ రోజున గురుపూజోత్సవం జరిపి గురువులకు కానుకలు బహుమతులు సమర్పించి వారిని సత్కరించి వారి ఆశీర్వాదములు తీసుకొంటారు. తమ జీవితానికి మార్గనిర్దేశం చేసి, ముక్తి వైపు నడిపించినందుకు ప్రతిఫలంగా ఇలా చేస్తారు.గురువుల పట్ల ఇదే గౌరవం అన్నివేళలా పాటిస్తున్నప్పటికీ ఈ రోజు వ్యాసమహాముని పుట్టిన రోజు కాబట్టి ఈ రోజుకంత ప్రాధాన్యత వుంది. దేశవ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం మండలంలోని చిలమకూరు గ్రామంలో శిరిడి సాయిబాబా ఆలయంలో తెల్లవారుజామున నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని పూజా కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయంలో గురు పౌర్ణమి ఉత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా గురు పౌర్ణమి సందర్భంగా సాయి భక్తులతో కిటకిట లాడుతూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## స్నేహిత కుటుంబానికి చేయూత



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: ఒంటిమిట్ట మండలం పెద్దకొత్తపల్లి నివాసి కట్ట. వెంకటసుబ్బయ్య ఈనెల 17వ తేదీన గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న అతని చిన్ననాటి స్నేహితులైన హరినాథ్ రెడ్డి, రాజేంద్ర ,రాంబాబు, సురేష్, శైలజ, లత ఆదివారం మృతుని ఇంటికి వెళ్లి అతని భార్య అయిన తులసమ్మను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 15000 వేల రూపాయలను కుటుంబ పోషణ నిమిత్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ భగవంతుడు ఇచ్చిన స్నేహ బంధము అత్యంత గొప్పదని కుల మత వర్గ భేదం స్నేహానికి లేదని స్నేహితులు ఉన్నప్పుడు ఆదుకోవలసిన కనీస బాధ్యత తోటి స్నేహితులపై ఉందని మేమున్నామంటూ ఓదార్పు కల్పించి ధైర్యం చెప్పాల్సిన బాధ్యత స్నేహితులదే అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్నా తోటి స్నేహితునిపై స్నేహబంధంతో తామున్నామని స్నేహితుని భార్యకు తెలియజేసి ధైర్యం చెప్పడం జరిగింది.

## కీ॥శే॥ సానపు రెడ్డి గోపాల్ రెడ్డి సేవలు పలవురికి ఆదర్శం



బద్వేల్, మేజర్‌న్యూస్ : ప్రముఖ విశ్రాంత ఉపాధ్యా యుడు కీర్తిశేషులు సానపు రెడ్డి గోపాల్ రెడ్డి సేవలు, ఆయన జీవనశైలి పలువురికి ఆదర్శప్రాయమని బద్వేల్ మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ వృత్తితోపాటు శల్య వైద్యుడిగా సేవలందించారని అన్నారు. స్థానిక బద్వేల్ పెన్షనర్స్ కార్యాల యంలో డాక్టర్ మీనాక్షి రెడ్డి అధ్యక్షతన నివాళి సభ ఏర్పాటు చేశారు. పెన్ష నర్స్ సంఘ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్థానిక షాలోమ్ చిన్నపిల్లల ఆశ్రమంలో వారి జ్ఞాపకార్థం పాఠ్యాంశ పుస్తకాలను అందజేశారు. వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడె పుల్లం రాజు, రామసుబ్బయ్య, ముండ్ల పాటి పిచ్చయ్య తదితర విశ్రాంత ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం పంచాయితీ కార్యాలయం ఆవరణంలో ఆదివారం పిడుగు పేరయ్య అధ్యక్షతన పంచాయతీ కార్మికుల సమస్యలపై సమావేశం జరిగినది.ఈ సమావేశంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు చట్టబద్రత, పని భద్రత, కష్టానికి తగిన వేతనము, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సమావేశాలు జరిగినప్పుడల్లా ముందుండి మొదటగా పనిచేసే కార్మికుడు పంచాయతీ కార్మికుడు అలాంటి కార్మికుడికి ఇంటి స్థలము ఇప్పించడంలో పంచాయతీ అధికారులు, సర్పంచ్ చొరవ తీసుకుని పట్టాలు ఇప్పించాలన్నారు. రెండు సంవత్సరాలైనా ఒక్క జత కూడా బట్టలు ఇవ్వకపోవడం బాధాకరం, అలాగే కార్మికులకు పనికి తగిన వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే స్వచ్ఛభారత్ కార్మికులకు రెండు సంవత్సరాలు జీతం ఇవ్వడంలో అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని వారన్నారు. అధికారులు తగిన శ్రద్ధ తీసుకొని కార్మికులు న్యాయం చేయకపోతే దీక్ష రూపంలో కార్మికులు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని వారన్నారు. అనంతరం నూతన పంచాయితీ కార్మికుల యూనియన్ కార్యదర్శిగా సేద్దర నాగేష్, సహాయ కార్యదర్శిగా ఓబులమ్మ అధ్యక్షులుగా శారదమ్మ ఉపాధ్యక్షులుగా బాలయ్య,, గురయ్యా, కోశాధికారిగా నాగరాజు, ఏం ప్రసాద్ తో పాటు కౌన్సిల్ సభ్యులుగా ఆంటోనీ, కరీముల్లా, నరేంద్ర, , దానమయ్య, మహేష్, శ్రీరాములు, పంచాయతీ కార్మికులు , బొగ్గవరపు మస్తాన్, జయన్న, ఓబులేసు, రాయలమ్మ, విజయమ్మ, శేఖర్, లలితమ్మ మాబు ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులు ఇటు చూడరూ!

**ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..!**
**ప్రమాదంలో విద్యుత్ స్తంభం..**
**ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనం..**



పుల్లంపేట, మేజర్‌న్యూస్: ప్రజల ప్రాణాలు అంటే విద్యుత్ అధికారులకు లెక్క లేనట్టు ఉంది. ప్రమాదం పొంచి ఉంది చర్యలు తీసుకోండి మహా ప్రభు అంటూ ఎన్నిసార్లు మొరపెట్టుకున్న నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే పుల్లంపేట మండలం అప్పయ్య రాజుపేట గ్రామంలోని శ్రీరాములు వీధిలో విద్యుత్ స్తంభం పూర్తిగా పాడైపోయి పడిపోయే పరిస్థితుల్లో ఉన్నా, పక్కనే కొత్త స్తంభాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. అయితే విద్యుత్ కనెక్షన్ మాత్రం ప్రమాదం కారంగా ఉన్న స్థంభం ద్వారానే కొనసాగిస్తుండడం, కొత్త స్తంభానికి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకపోవడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందో అని స్థానికులు భయభ్రాంతులకు గురవు తున్నారు. ఇప్పటికే అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన వారు నేడు రేపు అంటూ కాలం వెల్లదీస్తున్నారు కానీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. కేవలం ఒక గంట విద్యుత్ అధికారులు దృష్టి సారిస్తే సమస్య పరిష్కారమయ్యే పరిస్థితి ఉన్న మరి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావ డం లేదని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహించాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసినా మరి కనెక్షన్ ఇచ్చేందుకు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మరి అధికారులు మనసులో ఏముందో అర్థం కాలేదని, ఇలాగే కొన సాగితే వర్షాకాలంలోనూ, లేక ఇతర కారణాల వల్ల ప్రమాదకరంగా ఉన్న స్తం భం నేల కూలితే బాధ్యత ఎవరివహిస్తారని, ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని చెబుతున్న పట్టించుకోకపోతే ఏమి చెయ్యాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.మరి చూడాలి ప్రజలకు ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్థంభం పై అధికారులు చర్యలు తీసుకుంటారో లేక నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తారో.

## ప్రేమ,కరుణ, శాంతియే క్రీస్తు మార్గం



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: క్రీస్తు ప్రభువు చూపిన ప్రేమ, శాంతి, సమాధానం కరుణయే క్రీస్తు మార్గమని మాసాయిపేట విచారణ గురువు గుడిమె దేవ సహాయం, దువ్వూరు విచారణ గురువు సిప్రియన్‌లు అన్నారు. ఆదివారం మాసాయిపేటలోని సెయింట్ జాన్స్ చర్చిలో వారు దివ్య బలి పూజను నిర్వహించారు ఈ సందర్భంగా శాంతి సేవా సొసైటీ అధ్యక్షులు మడగలం ప్రసాద్ వారికి సన్మానం చేశారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఫాదర్ దేవ సహాయం నగరికి బదిలీ కావడంతో దువ్వూరు నుంచి ఫాదర్ సిప్రియన్ ఇక్కడికి రావడం జరిగిందని చెప్పారు ఇందులో భాగంగా ఇద్దరూ దైవ సేవకులకు తమ సొసైటీ తరుపున సన్మానం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీసాల ప్రసాద్ ,మనోహర్, అమృత, నీలమ్మ, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగా గురువు అయ్యవారు రెడ్డికి ఘన సన్మానం



కడప సిటి, మేజర్‌న్యూస్: యోగా గురువు పాలెంపల్లె అయ్యవారు రెడ్డిని ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని ఆయన శిష్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయ్యవారు రెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాలుగా కడపలోని ఆంధ్రప్రదేశ్ యాదా బ్రహ్మరంగమ్మ బాలికోన్నత పాఠశాలలో ఉచితంగా మహిళలు, పురుషులు, యువకులకు యోగ నేర్పిస్తున్నానన్నారు. యోగా నేర్చుకోవడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. నేడు కంప్యూటర్ యుగంలో ప్రతి మనిషికి మానసిక ఆనందం కొరవడిందని తెలిపారు. 'యోగ' ప్రతి మనిషికి మానసిక ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. సమాజంలో అనేక సమస్యలతో మనిషి సతమతమౌతుంటారనీ, మనిషి ప్రశాంతంగా ఉండాలంటే 'యోగా' ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. ఎల్లవేళలా 'యోగా' నేర్చుకొనేందుకు ఆసక్తి గలవారు 988 50 66814లో సంప్రదించవచ్చని తెలిపారు. యోగివేమన యోగా సెంటర్ నందు ప్రతి రోజు ఉదయం 5.00 నుండి 6.30 వరకు క్లాసులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తర్వాత శిష్యులందరూ గురువుతో తమ అనుభవాలను పంచుకున్నారు. తదనంతరం యోగా మిత్రులందరికీ పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

## వేడుకగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దాదాపు 45 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలయిక**




వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం వేడుకగా సాగింది. 1979లో పదో తరగతి చదివిన విద్యార్థులు దాదాపు 45 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలిశారు. ఆదివారం వేంపల్లెలోని రహదారులు,భవనాల శాఖ అతిథి గృహంలో సమావేశమైన వారు తొలుత గురువులను సన్మానించారు. గురు పూర్ణిమ సందర్భంగా గురువులను సన్మానించడం పూర్వ జన్మసుకృతమని అభిప్రాయపడ్డారు. దివంగతులైన సహచరులను తలచుకుని వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. మధ్యాహ్నం భోజనానంతరం తాము చదివిన టీఎస్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఇందులో రెండు, మూడు రాష్ట్రాల్లో వివిధ వృత్తులు, ఉద్యోగాల్లో స్థిరపడిన వారు ఉండటం గమనార్హం.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఎమ్మెల్యే షాజహాన్ బాష వెల్లడి**




మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ : డ్రగ్స్ రహిత మదనపల్లె నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి భావితరాల యువత భవితకు బంగారు బాటలు వేద్దామని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం,యువత భవితకు బంగారు బాటలు వేద్దాం, డ్రగ్స్ రహిత మదనపల్లె సాధిద్దాం అంటూ మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్,కరాటే విద్యార్థులు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే షాజహాన్ బాషా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యే షాజహాన్ బాషకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాష మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు.మదనపల్లె ప్రాంతంలో డ్రగ్స్ వున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,అరికట్టడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా వుండి ఉన్నత విద్యనభ్యసించి జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.విద్యార్థి దశ నుండి డ్రగ్స్ పట్ల అవగాహన కలిగి వుండాలని,అందుకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ మదనపల్లె అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఇచ్చిన పిలుపు మేరకు డ్రగ్స్ రహిత మదనపల్లె ధ్యేయంగా పనిచేస్తామని ప్రకటించారు.మదనపల్లె యూత్ కరాటే క్లబ్ విద్యార్థుల ద్వారా మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.ముందుగా మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ఘన స్వాగతం పలికారు.డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ఆధ్వర్యంలో దుశ్శాలువతో సన్మానించి,కిరీటం ధరింపజేసి, నిలువెత్తు గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎస్.ఎ.మస్తాన్,కౌన్సిలర్ తులసి రామకృష్ణ,బెల్లె రెడ్డి ప్రసాద్,జీవి నాయుడు,ఐటీయూసీ క్రిష్ణమూర్తి,హాస్టల్ వార్డెన్ వెంకటేష్,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి,నరసింహ యాదవ్,యూత్ కరాటే క్లబ్ మణిసాయి, మహేశ్వర్, మిస్బా, ముజీబ్, కరాటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో డిఎస్సీలో జాబ్ సాధించవచ్చు



జమ్మలమడుగు రూరల్, మేజర్న్యూస్: ప్రణాళికతో డిఎస్సీలో జాబ్ సాధించవచ్చు అని కోచింగ్ సెంటర్ నిర్వాహకులు యస్ సుబ్బరాజు యాదవ్ తెలిపారు. దూర ప్రాంతాలకు కోచింగ్ వెళ్ళలేని వారు, ప్రైవేటు స్కూల్ లో పని చేసే వారి కోసం సాయంత్రం సమయంలో అతి తక్కువ ఫీస్ తో కోచింగ్ అందించడం జరుగుతుందని సుబ్బరాజు యాదవ్ తెలిపారు. టెట్, డిఎస్సికి సన్నద్ధం అయే వారు ప్రణాళిక తో కష్ట పడి సబ్జెక్టులను విశ్లేషించి చదవాలని తెలిపారు. గతంలో ఎన్నటు లేని విధంగా 16,000 పోస్టులతో మెగా డీఎస్సీని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతుందని ఈ మెగా డీఎస్సీ అవకాశాన్ని బీఈడీ, డిఎడి అభ్యర్థులందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. తాము ఇచ్చే కోచింగ్ స్కూల్ అసిస్టెంట్, ఎస్ జి టి, టెట్ ,డీఎస్సీ ప్రణాళికతో అందిస్తున్నామని తెలిపారు. కోచింగ్‌కు హాజరు కావాలనుకునేవారు జమ్మలమడుగు నగరం బ్యాంక్ కాలనీలో ఉన్నటువంటి ఎస్ఎస్ఆర్ కోచింగ్ సెంటర్ ను సంప్రదించగలరని తెలిపారు.

# కూలిపోయిన బ్రిడ్జి..

**బాధ్యులెవరు - సీపీఐ**




కలసపాడు మేజర్న్యూస్: కలసపాడు మండలం పరిధిలోని పోరుమామిళ్ల–గిద్దలూరు ప్రధాన రహదారి లోనిశంకవరం దగ్గర ఆదివారం ఉదయం బ్రిడ్జికూలిపోయింది. దీంతోవాహనాలకు అంతరాయం ఏర్పడి ప్రజలు తాత్కాలిక రోడ్డు లేక అవస్తులు పడుతున్నారని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కార్యవర్గ సభ్యులు రవికుమార్, కేశవ, ఫిరోజ్ అధికారులపై మండిపడ్డారు ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఐ నాయకులు మాట్లాడుతూ మూడు రోజులు గా కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జి ఒక్కసారిగా కూలి పోయింది.దీంతో వాహనాల రాకపోలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి.బైకులు,ఆటోలు,జీపులు శంకవరం గ్రామంలోకి మళ్లించారు. ఆర్అండ్‌బి అధికారుల నిద్రావస్థలో ఇంకా మేలుకొని పరిస్థితుల్లో ఉన్నారు. ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యంగా ఉండటంతోనే ఈప్రమాదం చోటు చేసుకుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అలాగే ప్రమాదానికి పొంచి ఉన్న కలసపాడు వద్ద ఉన్న పెద్ద బ్రిడ్జి ,ఆర్ అండ్‌బి అధికారులు రోడ్డు బాగా లేకున్నా, బ్రిడ్జిలు కూలిపోయిన, ప్రజలు చనిపోయిన మాకు సంబంధం లేదు అన్న రీతిలో ఉండడం చాలా బాధాకరం ఈ పద్ధతిని ఆర్అండ్‌బి అధికారులు విడనాడి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారన్నారు. ఇన్ని సమస్యలు జరుగుతున్నా ఆర్అండ్‌బి అధికారులు ఎందుకు సమాధానం ఇవ్వడం లేదో చెప్పడం లేదు వారికే తెలుసు పైనున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాని అయోమయ పరిస్థితిలో ప్రజలు ఉన్నారని వారు అన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**సాయినాధునికి ప్రత్యేక పూజలు**

**సాయినాధుని దర్శించుకున్న ఇన్‌చార్జ్, చైర్మన్‌లు**



పులివెందుల అర్బన్, మేజర్న్యూస్ : గురు పౌర్ణమి పురస్కరించుకొని పులివెందుల పట్టణంలో పార్లపల్లి రోడ్డులో వెలసిన శ్రీ శ్రీ సాయినాధుని దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఆలయ అధ్యక్షుడు శ్రీరామ సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున మురళి స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు పంచామృతాభిషేకం, సాయినాధునిప్రత్యేక అలంకరణ, 10 గంటలకు సాయినాధుని పల్లకి సేవ, రెండు గంటలకు మహా మంగళహారతి కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురు పౌర్ణమి వేడుకలకు మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్లు, హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధ్యక్షుడు శ్రీరామ సుబ్బయ్య వారిని దృశ్యాలు వాళ్ళతో సత్కరించారు. మురళి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుదేవులను పూజించడం గురు పౌర్ణమి విశిష్టత అన్నారు. తల్లిదండ్రులను, గురువులను, దేవునితో సమానంగా పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున, గుల్జార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



కలసపాడు, మేజర్న్యూస్ : కలసపాడు మండల కేంద్రం లోని అమ్మవారిశాల ప్రాంగణంలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీమద్ భగవద్గీత సత్సంగ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి గురువు "విద్యా ప్రకాశానందగిరి స్వామికి", శ్రీకృష్ణ భగవానునికి అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి పారాయణాలు, భగవద్గీత పఠనము, శ్రీకృష్ణార్జునులకు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగము జరిగింది. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురుపూజోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు పూజా కార్యక్రమాల అనంతరం హాజరైన భక్తాదులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మలిపెద్దు నాగరాజు, భవనాశి పూర్ణ చంద్రరావు, జాలాది నారాయణ, గొంట్ల రామాంజనేయులు, కామిశెట్టి జయకృష్ణ, మహిళా మండలి అధ్యక్ష కార్యదర్శులు తుమ్మలపెంట సత్యావతమ్మ, సుంకు శకుంతల, కార్యవర్గ సభ్యులు తుమ్మలపెంట సావిత్రి, సుంకు రామసుబ్బమ్మ ,పత్తి సాయి సుజాత, జాలాది భాగ్యలక్ష్మి, తుమ్మలపెంట చైతన్య, కామిశెట్టి వాణి, చాటకొండ సరోజ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 21 మందిని పేపర్లపైనే పుట్టించారు

మొదటిపేజీ తరువాయి




పిచ్చిరెడ్డి వారసులు న్యాయపోరాటం ప్రారంభించారు. దీంతో ఆ బడాబాబులు పక్క ఊర్లో మరో పిచ్చిరెడ్డి ఉన్నట్టు ఒక డెత్ సర్టిఫికెట్ పుట్టించారు. అయితే మా తాత అంటూ ఆ డెత్ సర్టిఫికెట్టుకు దరఖాస్తు చేసుకున్న వ్యక్తి తాత వేరని, అందులో చూపించిన చిరునామా కూడా తప్పని, అందువల్ల ఆ సర్టిఫికెట్టును రద్దు చేయాలని తిరుమల రెడ్డి కుమారుడైన పిచ్చిరెడ్డి వారసులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగారు. కానీ అధికారులు న్యాయం చేయ లేదు. దీంతో బాధితులు లోకాయుక్తను ఆశ్రయించారు. లోకాయుక్త దీనిపై విచారించి నివేదిక పంపాలని జిల్లా ఉన్నతాధికారిని ఆదేశించింది. అయితే కబ్జాదారులు అధికారపార్టీ వాళ్లు కావడంతో ఉన్నతాధికారులు వాళ్లతో కుమ్మక్కై లోకాయుక్తకు రెండు మూడు సార్లు తప్పుడు నివేదికలు పంపించారు. అయితే లోకాయుక్త సరైన రీతిలో విచారణ చేయించి పంపాలని మొట్టికాయలు వేయడంతో అందరూ కూడబలుక్కున్నారు. తాము చెప్పిన పిచ్చిరెడ్డి ఆ సర్టిఫికెట్ తీసుకున్న అతనికి పెద్దనాన్న వరుస అని చెబుతూ ఒక వంశవృ క్షాన్నే సృష్టించి లోకాయుక్తకు నివేదిక పంపించారు. ఇప్పటివరకూ తాత అని చెప్పినవాళ్లు ఇప్పుడు పెదనాన్న అంటూ ప్లేట్ ఫిరాయించారని, అది తప్పుడు పత్రమని చెప్పడానికి ఇంతకన్నా ఏం ఆధారాలు కావాలని బాధితులు ఆ నివే దికపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో లోకాయుక్త తన పరిధిలోని ఒక డీఎస్పీని విచారణాధికారిగా నియమించింది. ఆయన విచారణ నిమిత్తం వచ్చి తప్పుడు సర్టిఫికెట్ పొందిన కుటుంబాన్ని ప్రశ్నించగా వాళ్లు తమకు తమ కు టుంబ వివరాలు తెలియదంటూ విచారణకు సహకరించలేదని తెలిసింది. అలాగే ఆ విచారణాధికారి డెత్ సర్టిఫికెట్లో ఉన్న చిరునామాకు వెళ్లి విచారిస్తే అది తప్పుడు చిరునామా అని రుజువైనట్టు విశ్వసనీయ సమాచారం.

**లోకాయుక్తలో తప్పక న్యాయం జరుగుతుంది**

**ఆకేపాటి శివశంకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు**

ఆ తప్పుడు సర్టిఫికెట్ బాధితులు మా అక్కవాళ్లే కావడంతో నేను కూడా వాళ్లతోపాటు తిరగాల్సి వస్తోంది. ఆ సర్టిఫికెట్ తప్పని చెప్పడానికి అందులో ఉన్న చిరునామా చాలు. అది తప్పుడు సర్టిఫికెట్ అని నూటికి నూరుమందికీ తెలుసు. అయినప్పటికీ దాన్ని నిజం చేయడానికి జిల్లా యంత్రాంగం శాయశక్తులా ప్రయత్నిస్తోంది. వాళ్లవన్నీ తప్పుడు నివేదికలని నిరూపించడానికి కావాల్సినన్ని ఆధారాలు మావద్ద ఉన్నాయి. అందువల్ల లోకాయుక్తలో మాకు తప్పకుండా న్యాయం జరుగుతుంది.

# పుల్లంపేటలో ఆగని భూ దోపిడి

మొదటిపేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: దున్నే వాడికే భూమి అనే సామె తను ఆదర్శంగా తీసుకుని పుల్లంపేట మండలంలో ప్రభుత్వ భూములను అడ్డు అదుపు లేకుండా దున్నేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మెజార్టీ ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోగా, అప్పుడు ప్రేక్షకు పాత్ర వహించిన వారు ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో మిగిలిన భూముల్లో పచ్చగా ఉన్న భూ ములు ఎర్రగా మార్చే కార్యక్రమం కొనసాగుతుంది.ఇప్పటికే కబ్జా అయిన భూ ములకు తోడు కొత్తగా పుల్లంపేట మండలం కొమ్మనవారిపల్లి రెవెన్యూ విలేజ్ సర్వే నెంబర్ 776లో రాత్రికి రాత్రే కొండని పిండి చేసి, చెట్లను తొలగించి సాగుకు సిద్ధం చేశారు. మరి ప్రభుత్వ భూములు సొంత సొత్తులా అనుకుంటు న్నారో లేక కబ్జా చేస్తే మమల్ని ఎవరు ఏమి చేస్తారు అనుకుంటున్నారో తెలియ దు కానీ ,కబ్జా దారుల దెబ్బకు అధికారులకు తలనొప్పులు మొదలయ్యాయి.

**సెలవస్తే అంతే సంగతులు**

పుల్లంపేట మండలంలో సెలవు వస్తే చాలు కబ్జారాయుళ్ళు రెచ్చిపోతు న్నారు. అందిన కాడికి ప్రభుత్వ భూములను చదును చేసి రాత్రికి రాత్రే కబ్జాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా అనేక ప్రభుత్వ భూ ములు కబ్జాకు గురై అక్రమార్కులకు లక్షలాది రూపాయలు ఆస్తిగా మారిపో యాయి.ప్రస్తుతం రోజుకొక కబ్జా మండలం లో వెలుగు చూస్తుండడంతో ఏం చేయాలో అర్థం కాక అధికారులు కూడా ఆందోళన చేస్తున్నారు. చర్యలు తీసు కుందామంటే ఏ నాయకుడు ఏమంటారో అని ఆలోచిస్తున్నట్లు సమాచారం.

గత ప్రభుత్వంలో కూడా నాయకుల వత్తిడితో అధికారులు చేతులు కట్టేయడంతో ప్రస్తుతం కూడా అదే పరిస్థితి కొనసాగుతుందేమో అని అధికారులు ముందడుగు వేసేందుకు జంకుతున్నారు మరి నూతన ప్రభుత్వంలో చంద్ర బాబు పాలనలో అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది కాబట్టి ప్రభుత్వ భూము లను కాపాడాలని, నిబంధనల మేర భూమి లేని నిరుపేదలకు పంచేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

**అధికారులకు పెను సవాల్,,**

పుల్లంపేట లో పనిచేసే రెవెన్యూ అధికారులకు, పని చేయబోయే కొత్తగా రానున్న రెవిన్యూ అధికారులకు భూకబ్జాలు పెను సవాల్ గా మారనున్నాయి. అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీల నాయకులకు కూడా ప్రభుత్వ భూములపై స్పష్టమైన అవగాహన ఉండడం, ఎవరికి అనుకూలంగా ఉన్న ప్రాంతంలో వారు ప్రభుత్వ భూములను మింగేస్తుండడంతో ప్రభుత్వ భూముల ను కాపాడాలంటే రెవెన్యూ అధికారులకు సవాల్‌గా మారనుంది. రోజుకో రెవిన్యూ విలేజ్ ప్రకారం కబ్జాలకు గురవుతుంటే వాటిని ఆపేందుకు అధికారులు ప్రయత్నించేందుకు వెనకడుగు వేస్తున్నారు అటే మరి ఇక్కడ పరిస్థితి ఏంటో ఇట్టే అర్థమవుతుంది. మరి దున్నేవాడిదే భూమి అన్నట్లుగా దోచుకునే వాడిదే ప్రభుత్వ భూమి అయితే మరి ప్రభుత్వ ఆకాంక్షల ప్రకారం భూమిలేని నిరుపేదలకు భూమిని ఎలా పంచుతారో వేచి చూడాలి.

## గురుపౌర్ణమి సందర్భంగా బత్యాల ప్రత్యేక పూజలు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం నాడు రైల్వేకోడూరు టౌన్ పగడాల పల్లిలో మరియు కోడూరు మండలం బొజ్జవారిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ సాయిబాబా స్వామి మందిరాలను స్థానికుల(గ్రామస్తుల) ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బత్యాల చంగల్ రాయుడు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ఆయనను శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మావిళ్ళ సుబ్రమణ్యం, తెలుగుయువత ఉమ్మడి కడప జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్కసం సునీల్, కస్తూరి సుధాకర్, మామిళ్ళ ఈశ్వరయ్య, గుంటి హేమంత్ కుమార్, కోట శంకర్, జోగినేని మల్లికార్జున, మావిళ్ళ సుబ్బయ్య, ఎన్నారై టిడిపి మల్లెం హేమంత్ కుమార్, మద్రిపల్లి చంగల్రాయుడు ఆచారి, లక్ష్మీదేవి, అలుగంటి నరసింహులు, మావిళ్ళ రాజమ్మ, పగిడి బాబు, సాయి కుమార్ ఇంకా పలువురు కూటమి పార్టీల నేతలు, భక్తులు పాల్గొన్నారు.

# భూమి సర్వే కోసం నాలుగేళ్లగా నిరీక్షణ

## తమ్ముడి భూమిపై అన్న కన్ను
## ఆత్మహత్యే శరణ్యమంటున్న ఓ నిరుపేద కుటుంబం

రాజంపేట, మేజర్‌న్యూస్: భూకబ్జాలకు కాదేదీ అనర్హం అన్నట్లు ప్రభుత్వ భూములు కబ్జా చేయడమే కాక పేగు పంచుకుని పుట్టిన తమ్ముడి భూమి కూడా కాజేయాలని చూస్తున్న ఓ అన్న భాగోతం ఇది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని హస్తవరం చెర్లోపల్లి లో బసన బోయిన కృష్ణయ్యకు ముగ్గురు సంతానం. వారిలో బసన బోయిన సుబ్బయ్య పెద్దవాడు. రెండవ కుమారుడు సిద్దయ్య, చివరివాడు వెంకటయ్య. చెర్లోపల్లి కొత్తపల్లి రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 358 లో పెద్దలకు చెందిన 4 ఎకరాల 66 సెంట్లు భూమిలో చివరివాడు వెంకటయ్యకు రావాల్సిన వాటాలో 2.08 ఎకరాలు పెద్దవాడు సుబ్బయ్య వాటా ఇవ్వనంటూ బెదిరింపులకు పాల్పడుతుండటంతో వెంకటయ్య తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు గత నాలుగు సంవత్సరాల నుండి చెప్పులరిగేలా తిరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతో కుటుంబ సమేతంగా ఆత్మహత్య పరిష్కారమని అంటున్నాడు. ఆదివారం తన పొలం భూమిలో పాత్రికేయులతో మాట్లాడుతూ తన గోడు వెళ్లబోసుకున్నాడు. గత నాలుగేళ్ల నుంచి తనకు రావాల్సిన వాటా భూమిని కొలిచి ఇవ్వాల్సిందిగా అన్న సుబ్బయ్యను కోరితే నిరాకరించగా తహసీల్దార్, ఆర్ డి ఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు తిరిగానని, కలెక్టర్ స్పందించి రాజంపేట మండల సర్వేయర్ కు సమస్యను పరిష్కరించమని సూచించినట్లు తెలిపారు. తన భూమిలో అడుగుపెడితే కుటుంబ సమేతంగా ఆత్మహత్యకు పూనుకుంటామని తన సోదరుడు సుబ్బయ్య బెదిరింపులకు పాల్పడడంతో అధికారులు వెనకడుగు వేశారని అన్నారు. తన స్వార్జితమైన సర్వే నెంబర్ 358 1బి లోని 0.75 సెం ట్లు భూమికి వెళ్లేందుకు ప్రభుత్వ రాస్తా నుంచి తనకు దారి ఇవ్వకుండా అడ్డు పడుతున్నాడని ఆరోపించారు. అప్పుల బాధతో తన 75 సెంట్లు భూమిని విక్ర యించి కొనుగోలుదారుడికి హద్దులు చూపించే సమయంలో తన సోదరుడు సుబ్బయ్య కుటుంబ సమేతంగా తనపై భౌతిక దాడులకు ప్రయత్నించాడని వాపోయాడు. సర్వే నెంబర్ 354 లోని తన ప్రభుత్వ రాస్తా పోరంబోకు స్థలం లో 1.08 ఎకరాలు ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా రెండు ట్రాన్స్ఫార్మర్లు,



బోర్లను ఏర్పాటు చేసుకొని దర్జాగా అనుభవిస్తున్నాడని, సర్వే నెంబర్ 359 డీకేటీ చుక్కల భూమిలో 2.63 ఎకరాలు, 357 లో 1.06 ఎకరాలు కబ్జా చేసి అనుభవిస్తూ తనకు రావాల్సిన భూమిని కూడా కాజేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించి అనుభవిస్తున్న చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. తనకు పెళ్లీడుకు వచ్చిన కుమార్తె, చిన్న పిల్లలు సంతానం ఉన్నారని., రెవెన్యూ అధికారులు తన కు న్యాయం చేయకపోతే తన పొలంలోనే కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసు కుంటానని, తనకు మరణం తప్ప వేరే గత్యంతరం లేదని బోరున విలపిం చారు. రెవిన్యూ యంత్రాంగం ఇప్పటికైనా సుబ్బయ్య బెదిరింపులకు లొంగక వెంకటయ్య కు చెందాల్సిన భూమిని అప్పజెప్పి న్యాయం చేస్తారో లేదో వేచి చూడాల్సిందే..

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



వల్లూరు, మేజర్‌న్యూస్ : కడప - తాడిపత్రి జాతీయ రహదారి అక్షితల ఓబా యపల్లి గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆదివారం వ్యక్తి మృతి చెందాడు, మృతుడు పెండ్లీ మర్రి మండలం కొండూరు గ్రామానికి చెందిన పాల వ్యా పారి ప్రసాద్ రెడ్డి 45 పోలీ సులు గుర్తించారు, మృతుడు ప్రసాద్ రెడ్డి పాల వ్యాపారం సాగిస్తూ కడపలో నివాసం ఉంటున్నాడు, ఆదివారం తెల్లవారుజామున కడప నుండి వల్లూరు మండలం గొల్ల ఓబాయ్ పల్లె లో పాలు సేకరణ చేయడానికి వెళ్తున్నప్పుడు గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించి సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు..

## వైభవంగా గురుపౌర్ణమి..

వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో ఉన్న శ్రీ సత్య సాయి మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం నాడు ఉదయం నుండి స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు, మండలంలోని గ్రామ ప్రజలందరూ స్వామి వారి సేవలో పాల్గొని ఆనంద పాత్రులయ్యారు, ఆలయానికి వచ్చిన భక్తులు అందరికీ ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, తదుపరి సాయంకాలం హారతులు ఇచ్చి శ్రీ సత్య సాయి ఉత్సవ విగ్రహాన్ని గుడి చుట్టూ ప్రదక్షిణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం భక్తులందరికీ అల్పాహారం అందించారు, మండల పరిధిలోని పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

## నంది, గరుడ వాహనాలపై శివకేశవులు

రాజంపేట, మేజర్ న్యూస్ : పద కవితా పితామహుడు తాళ్లపాక అన్న మయ్య స్వయంగా అర్చించి, సేవించిన సిద్దేశ్వర, చెన్నకేశవ స్వామి వార్ల వా ర్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజైన ఆదివారం సిద్దేశ్వరుడు నం ది వాహనంపై, చెన్నకేశవుడు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం చెన్నకేశవ స్వామి మోహినీ అవతారంలో భక్తులకు కనువిందు చేయ గా, సిద్దేశ్వర స్వామి పల్లకి సేవలో అభయమిచ్చారు. సాయంత్రం అన్నమయ్య ధ్యాన మందిరం వద్ద గల ప్రధాన వేదికపై సిద్దేశ్వర స్వామికి వేద పండితులు, అర్చకులు ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం సిద్దేశ్వర స్వామి నంది వాహనంపై, చెన్నకేశవ స్వామి గరుడ వాహనంపై తాళ్లపాక గ్రామ మాడ వీ ధులలో తిరుగుతూ భక్తులకు కనువిందు చేశారు. జిల్లాలోని రాధ, గాయత్రి, ఎల్లయ్య, రమణమ్మ, శ్రీదేవి, లీలావతి, యశోద కృష్ణ బృందాలు తమ కోలా టాలతో భక్తులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తాళ్లపాక సమూహ దేవాలయాల ఇన్స్పెక్టర్ బాలాజీ, గురుస్వామి పాల్గొన్నారు.


సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతున్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :

9177345622, 9491490468, 8897594213

# పలు గురుకుల పాఠశాలను పరిశీలించిన

### మాజీ ఎమ్మెల్సీ బత్యాల



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ ఆదివారం రైల్వేకోడూరు నియోజక వర్గం ఓబులవారిపల్లి మండలం సంజీవపురం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురు కులం, మంగంపేట వద్ద ఉన్న బాలుర గురుకుల పాఠశాల రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని మంగం పేట డౌన్ వద్ద ఉన్న ఎస్టి బాలికల మినీ గురుకులాలని గురు పౌర్ణమి రోజున స్వయంగా వెళ్లి పరిశీలించి అక్కడ ఉన్న విద్యార్థుల అడిగి వారి సమస్యలను తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాలచంగల్ రాయుడు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ గురువులు దైవంతో సమానమని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని బాగా చదువుకొని ప్రతి ఒక్కరు ప్రయోజకులు కావాలని అలాగే స్కూల్లో మీ తరగతి గదులను కానీ, హాస్టల్లో మీరు ఉండే గదులను కానీ పరిశుభ్రంగా ఉంచు కోవాలని మన చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల విష జ్వరాలు, వ్యాధులు మన దరి చేరవని విద్యార్థులకు హిత బోధ చేశారు. నేను మీ దగ్గరికి అప్పుడప్పుడు వస్తూ ఉంటానని మీకు ఏ సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే నేను ఆ సమస్యలను పైసంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరిస్తా నని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులకి, హాస్టల్ వార్డెన్స్‌కి పాఠశాలను వసతి గృహాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో కస్తూరి సుధాకర్, హేమంత్ కుమార్, శంకర్, జోగినేని మల్లికార్జున, హరి పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం చేయండి

### ఎస్ఎస్‌డి సుబ్బనర్సయ్య



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: సమతా సైనిక్ దళ్ ఆధ్వ ర్యంలో 24వ తేదీ ఉదయం 10:30 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీనగర్ ధర్నా చౌక్ వరకు సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించబడుతుందని తదుపరి సమావేశం నిర్వ హించబడుతుందని ఆసక్తి గలవారు ఫోన్ ద్వారా గాని నేరుగా తమను సంప్రదించాలన్నారు. ప్రతి జిల్లా నియో జకవర్గ మండల కమిటీ సమతా సైని కులు అందరూ తప్పనిసరిగా ఈ ర్యాలీకి రావాలని విజ్ఞప్తి విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేష్ బాబు ముఖ్య అతిథులుగా విచ్చేయున్నారని సమతా సైనిక్ గల్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు చౌడవరం సుబ్బ నరసయ్య తెలిపారు

# అల్లం వెంకటేశ్వర్లును పరామర్శించిన రితీష్ రెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్ : అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అల్లం వెంకట సుబ్బయ్య, సోదరుడు అల్లం వెంకటేశ్వర్లు వయస్సు 72 ఇటీవల ప్రమాదపు శాత్తు అనా రోగ్యానికి గురికావడంతో ఆయన వెన్నెముక ఆపరేషన్ చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఆదివారం బద్వేల్ నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు మంచూరి సూర్య నారాయణ రెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్యంపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అల్లం వెంకట సుబ్బయ్య ద్వారా సమాచారం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి ఆయన ఆరో గ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ అవసరం వచ్చినా మీకు పార్టీ అండ గా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు వారి వెంట నందగోపాల్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి , కొత్తపు మునిరెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య, అరవ శ్రీనివాసులు రెడ్డి అల్లం వెంకటసుబ్బయ్య గురు ప్రసాద్ రెడ్డి సుర గంగిరెడ్డి పొత్తపి నరసింహ ఈశ్వర్ రెడ్డి ,ఋషికేశవ, భాస్కర్ రెడ్డి, రాజారెడ్డి, గోపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేదవ్యాస మహర్షి ఆది గురువు



వేంపల్లె మేజర్ న్యూస్: భగ వాన్ వేదవ్యాస మహర్షి భారతీయ సమాజానికి ఆది గురువు అని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆది వారం వేంపల్లెలో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ భార తీయ సంస్కృతిలో గురువుకు విశిష్ట స్థానం ఉందన్నారు. గురు పరం పరకు ఆద్యు డు భగవాన్ వేదవ్యాస మహర్షి అని అన్నారు. వేదవ్యాస మహర్షి నాలుగు వేదాలు సమాజానికి ఇవ్వడమే కాకుండా పంచమ వేదంగా ప్రసిద్ధి గాంచిన సంస్కృత మహా భాగవతాన్ని, అష్టాదశ పురణాలు, ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలను అందించిన గురువరేన్యుడన్నారు. పతంజలి యోగ శాస్త్రానికి ఆధారం వ్యాస మహర్షి చెప్పిన సూత్రాలే అన్నారు. కాంగ్రెస్ నేతలు అలి వేలమ్మ, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, వినయ్ పాల్గొన్నారు.

# ఈవీయం వ్యతిరేక ఉద్యమం... మరో చారిత్రక పోరాటం



కడప సిటి మేజర్ న్యూస్: అభివృద్ధి చెంది, సాంకేతిక పరి జ్ఞానాన్ని కనుగొన్న ప్రపంచ దేశా లు సైతం ఉపయోగించని, ఈవీ ఎం లపై 140 కోట్లమంది భారతీ యులకు అనుమానంగా వుందని దీనికి పాలకులు ప్రజలకు సమా ధానం చెప్పి తీరాలని జాతీయ సమన్వయ కర్త రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు సంగటి మనోహర్ అన్నారు ఆదివారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఈవీఎం వ్యతిరేక జాతీయ ఉద్యమం మరో చారిత్రక పోరాటం అనే పోస్టర్‌ను విడుదల చేసారు ఈ సందర్భంగా మనో హర్ మాట్లాడుతూ నూటికి 98 శాతం వున్న దేశ మూల నివా సులకు, భూమి పుత్రులకు, అఖండ జంబుద్వీప మహాజన భారత ప్రజానీకానికి, ప్రజా స్వామ్య వ్యవస్థలో భారత ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసు కొని సమాధానం చెప్పాల్సిందేనని ఆయన నిలదీ శారు లేదంటే చరిత్ర హీను లుగా, బాధ్యతా రహితులుగా మిగిలి పోతారని విమర్శించారు ఈ సమా వేశంలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ అవ్వారు మల్లికార్జున, రాయలసీమ ఎస్సీ ఎస్టీ హ్యూమన్ రైట్స్ ఫోరం కన్వీనర్ జె వి రమణ పాల్గొన్నారు

# కూలుతున్న పాత బ్రిడ్జిలు

### భయందోళనలో వాహన దారులు ప్రజలు





కలసపాడు మేజర్ న్యూస్: పోరు మామిళ్ళ, గిద్దలూరు జాతీయ రహదారి పై పూర్వం నిర్మించిన పురాతన కల్వర్టు, కాలం చెల్లిన బ్రిడ్జి లు కూలి పోతుం దటంతో కడపజిల్లా కలసపాడు మండల పరిధిలోని శంకవరం సమీపం లో ప్రధాన రహదారిలో కల్వర్టు కూలీ పోవడం వల్ల ప్రయాణికులు విద్యార్థులు ప్రజలు దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటూ అవస్తలు పడ్డా రని స్థానికులు చెబుతున్నారు. ప్రకాశం జిల్లా సరిహద్దుల్లో నుండి కలస పాడు మీదుగా కడప జిల్లాలో పలు ప్రాంతాలకు వెళ్లేవారు ప్రయాణికులు వాహన దారులు అవస్థలు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శంకవరం వద్ద కూలిన బ్రిడ్జి మీదుగా ప్రయా ణికులు వెళ్ళటానికి వీలులేక వాహన దారులు ప్రజలు పడుతున్న కష్టాలను వెంటనే పరిష్కరించాలని శంఖవరం వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టి త్వరలో పూర్తి చేయాలని స్థానిక ప్రజలు డిమాండు చేస్తున్నారు. ఈ కల్వర్టు వద్దనుండి బారివాహనాలు శంఖవరం ఊరిలో నుండి వెళ్లేందుకు వాహనాలు ఇబ్బం దులు ఎదుర్కొం టూన్నారని వెంటనే కల్వర్టు నిర్మాణం చేపట్టి త్వరలో వాహన దారులకు సహాయ పడాలని వాహన దారులు ప్రజలు ను డిమాండు చేశారు.

# వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



వేంపల్లె మేజర్ న్యూస్: ఆవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహిం చారు. ఆదివారం ఆమె స్వగృహంలో ఉపాధ్యాయులకు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మనలో జ్ఞాన జ్యోతిని వెలిగించి ప్రగతి పథంలో నడిపించేవారే గురువులని, అలాంటి గురువులను ప్రతి ఒక్కరూ సేవ చేయాలన్నారు. ప్రతి ఏడాది ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున వ్యాస మహర్షి జయంతిని గురు పౌర్ణమిగా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోపా మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**షిర్డీ సాయిబాబా ఆలయంలో..**

గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అభిషేకం, హారతి, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, వివిధ విశేష పూజలు ఉదయాన్నే చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

# జిలకర మసూర బియ్యం కిలో రూ. 49లు నాణ్యమైన కందిబేడలు రూ.69లు

### మనిషికి 10 కేజీలు బియ్యం తాసిల్దార్ రమేష్ కుమార్




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ మార్కెట్లో బియ్యానికి రెక్కలు సామా న్య ప్రజలు తినలేక పోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్ల ద్వారా, మండిమర్చంట్ అసోసియేషన్ ద్వారా కిలో బియ్యాన్ని 49 రూపాయలకే అందించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని పులివెందుల తాసిల్దార్ రమేష్ కుమార్ ,స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డిటి గోవింద్ మోరే తెలిపారు. ఇందులో భాగంగా అధికారుల ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో ఆదివారం రెండు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరి గిందని సోమవారం మరో కౌంటర్లను ప్రారంభించనున్నట్లు వార తెలి పారు. ఈ సదవకాశాన్ని పట్టణంలోని ప్రజలు ఉపయోగించు కోవాలన్నారు. బియ్యం కావాలనుకునేవారు ఆధార్ కార్డుకు 10 కేజీలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. బియ్యానికి వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుజిత్, మండి మర్చంట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాయినాధుని ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా జీవించాలి : ఎమ్మెల్యే



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సాయినాధుని ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా జీవించాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆకాం క్షిం చారు. గురుపౌర్ణమిని పురస్కరించు కొని ఆదివారం పట్టణంలోని పలు సాయి బాబా ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ శిరిడి సాయి బాబా సూక్తులు నేటి మానవాళికి ఆదర్శనీయమన్నారు.మానవాళికి శాంతి మార్గాన్ని నేర్పిన మహనీయుడు సాయినాధుడు అని పేర్కొన్నారు. చివరగా అమ్మచెరువుమిట్టలోని సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి,డ్యాన్స్ రెడ్డెప్ప,కంచర్ల మల్లికార్జున నాయుడు,అనంత రామచంద్ర,కమాలమర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం..జాగ్రత్తలు పాటించకపోతే తిప్పలు తప్పవు

## దోమలు విజృంభించి జ్వరాలు ప్రభలే కాలం



వీరబల్లి, మేజర్ న్యూస్: భగభగమండే ఎండ వేడిమి నుంచికాలం ఉపశమనం కలిగించినా వ్యాధుల ముప్పు మాత్రం వెంటాడుతుంటుంది. వాతావరణం మారిపోయింది. చల్లగాలులు.. వర్షాలు.. గాలిలో తేమ.. ఇవన్నీ ఇప్పుడు వాతావ రణంలో భాగం. ఋతుపవనాలు చురుకుగా కదులుతుండట0తో అన్నిచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. చల్లని.. తడి వాతా వర ణం మన ఆరోగ్యంపై ప్రభావం చూపించే అవకాశం ఉంది. సా ధారణంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా చక్క ర్లు కొట్టి మనకు ఇబ్బంది కలిగిస్తాయి. వాటిలో కొన్ని ప్రాణాం తకమైనవి ఉంటాయి. వర్షం కారణంగా చాలాచోట్ల వాటర్ లాగి ంగ్, ధూళి కారణంగా దోమలు, ప్రమాదకరమైన బ్యాక్టీరియా పుడుతుంది. నీరు మరియు గాలిద్వారా ఈ బ్యాక్టీరియా మనం తినే ఆహారం ద్వారా మన శరీరానికి చేరుకుంటుంది. ఇది జ్వ రం, ఫ్లూ వంటి వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. వర్షంకారణం గా ఇళ్లలోకి తేమ రావడం వల్లతేమ సమస్య తలెత్తుతుంది. ఇళ్ల లో తేమ పెరగడం వల్ల నల్ల ఫంగస్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. నల్ల ఫంగస్ వేసవిలో జన్మించినప్పటికీ, వర్షం తో వచ్చే తేమలో ఇది వేగంగా వ్యాపిస్తుంది. వర్షంలో సంభవిం" ఏ వ్యాధులు, వాటిని నివారించే మార్గాలు తెలుసుకోవడం ద్వా ఈ సీజన్లో అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చు..

**సాధారణ జ్వరం మరియు జలుబు**

సీజన్ మార్పుతో వాతావరణంలో వచ్చే సూక్ష్మ క్రిముల వల్లవ చ్చే జ్వరం వైరల్ జ్వరం అని డాక్టర్లు చెబుతున్నారు. అవి గాలి, నీటి ద్వారా వ్యాపిస్తాయి. సాధారణ జ్వరం రకం వైరస్ రకాన్ని బట్టి ఉంటుంది. జ్వరం మాత్రమే ఉన్నప్పటికీ, కొంతమందికి దగ్గు, కీళ్ల నొప్పులు కూడా ఉండవచ్చు. కానీ ఇవి ఫ్లూ, డెంగ్యూ లేదా చికునున్యాకాదు. ఈ జ్వరం మూడు నుంచి ఏడు రోజులు ఉంటుంది. దీని వ్యవధి వైరస్ మీద ఆధారపడి ఉంటుంది.

**రక్షణ ఇలా..**

1. భోజనంచేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచు కోవాలి 2. నిలువ ఆహార పదార్థాలు ఉపయోగించవద్దు. 3. తాజా పళ్ళు తినాలి. 4. వర్షంలో తడవ వద్దు. 5. తడిచిన బట్ట లలో ఎక్కువసేపు ఉండవద్దుకి. బయట ఆహార పదార్థాలు తిన వద్దు. 7. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ఉండవద్దు.

**దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు..**

చికెన్ గున్యా.. డెంగ్యూచికెన్ గున్యా మరియు డెంగ్యూ వైరస్ వల్లవచ్చే వ్యాధులు, అయితే అవి వెక్టర్ ద్వారా కలిగే వ్యాధులు. ఇవి దోమకాటు వల్ల వ్యాపిస్తాయి. ఇందులో అధికజ్వరం, కీళ్ల నొప్పులతో వస్తుంది. అలాగే వాంతులు, తలనొప్పి కూడా ఉం టాయి. అధిక జ్వరంతో డెంగ్యూ మొదలవుతుంది. కళ్ళు వెనుక తలనొప్పి ఉంటుంది. అలాగే, తక్కువ ప్లేట్ లెట్స్ కార ణంగా, శరీరంపై దద్దుర్లు ఉంటాయి. చికెన్ గున్యాలో కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉంటాయి. మొదటి రెండు లేదా మూడు రోజుల్లో

**చాలా జ్వరం ఎక్కువగా ఉంటుంది. రక్షణ ఇలా...**

ఇళ్లను శుభ్రంగా ఉంచండి, కూలర్లు, గుంటలు, కుండలు మరి యు టైర్లు మొదలైన వాటిలో ఎక్కువ కాలం నీరు చేరడానికి అ నుమతించవద్దు. వాటిలో దోమలు సంతానోత్పత్తి ప్రారంభిసా బియి. మలేరియాతీవ్రమైన తలనొప్పి మరియు వణుకుతో కూడిన అధిక జ్వరం మలేరియా యొక్క లక్షణాలు ఈ ఇర్వంతరు వాత ఒక నిర్దిష్ట విరామం తర్వాత అదే విధంగా వస్తుంది. ఈ సందర్భంలో, మలేరియాకు వెంటనే రక్త పరీక్ష చేయించుకోవా లి. మలేరియాకు కారణం ఆడ అనోఫిలస్ దోమ దాని కాటు కార ణంగా, దాని లోపల ఉన్న మలేరియా జెర్ఫ్ మనలోపలికి వెళ్లా యి. 14 రోజుల తరువాత అధిక జ్వరం వస్తుంది. ఈ దోమలు వర్షం యొక్క స్థిరమైన నీటిలో సంతానోత్పత్తి చేస్తాయి. మలేరి యాను నివారించడానికి, దోమతెరలు లేదా చిన్న దోమ వికర్ష కాలు లేదా క్రీములు వాడాలి. చుట్టూ నీరు సేకరించకుండా జాగ్రత్తవహించండి. నీరు పేరుకుపోతుంటే, అందులో పురుగు మందు లేదా కిరోసిన్ కలపాలి. హెపటైటిస్ వర్షాకాలంలో ఈ వ్యాధి వచ్చే అవకాశాలు పెరుగుతాయి. కామెర్లు వచ్చినప్పుడు హెపటైటిస్ ఎ వస్తుంది. ఇది కాలేయ కణాలలో సంక్రమణ వల నకలుగుతుంది. ఈ వ్యాధి యొక్క సూక్ష్మ క్రిములు కలుషితమై న ఆహార పదార్థాల నుండి. తాగునీటి నుండి శరీరంలోకి ప్రవే శిస్తాయి. కాలేయ వ్యాధి కారణంగా, రక్తంలో బిలిరుబిన్ పరి మాణం పెరుగుతుంది. ఈ కారణంగా శరీర భాగాలు పసుపు రంగులో కనిపిస్తాయి మరియు కామెర్లు ఉంటాయి.

రక్షణ పద్దతులు

శుభ్రమైన వస్తువులను మాత్రమే తినండి. నీటిని మరిగిం చండి లేదా ఫిల్టర్ చేసిన నీటిని మాత్రమే త్రాగాలి. బయట ఆహారం తినవద్దు. 4 భద్రతతో పబ్లిక్ వాష్రూమ్లను ఉపయోగిం చండి. ఫ్లూ (ఇన్ఫ్లుఎంజా) వర్షాకాలంలో చాలా ఇన్ఫ్లుఎంజా ఫ్లూ కేసులు కనిపిస్తాయి. ఇది జలుబు తగ్గు అధిక జ్వరం మరియు కీళ్ల నొప్పులకు కారణమవుతుంది. ఈ లక్షణాలు సాధారణ ఫ్లూ కూడా కావచ్చు సాధారణ ఫ్లూ ఐదు నుండి ఏడు రోజుల వరకు ఉంటుంది. మందులు తీసుకున్న తర్వాత కూడా కోలుకోవడా నికి చాలా సమయం పడుతుంది. జలుబు, దగ్గును నయం చేయడానికి 10 నుండి 15 రోజులు పడుతుంది.

రక్షణ ఇలా..

ఫ్లూ నివారణకు టీకాలు వేయవచ్చని డాక్టర్లు చెప్పారు. ఈ వ్యాధులు ప్రతి సంవ త్సరం వస్తాయి, కాబట్టి టీకా తీసుకోవడ 0 ద్వారా మీరు దీనిని నివారించవచ్చు. 2 టీకా తర్వాత కూడా ప సంభవిస్తే, దాని ప్రభావం తక్కువగా ఉంటుంది. 3. ఇది కా కుండా, మీరు ఈ రోజుల్లో రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లడాన్ని నివారించాలి. అలాంటి ప్రదేశాలలో దగ్గులేదా తుమ్ము వల్ల ఇత రవ్యక్తుల నుంచి మీకు సోకే అవకాశం ఉంటుంది. 4. స్పర్శద్వా రా కూడా ఫ్లూ వ్యాపిస్తుంది. దీనిని నివారించడానికి గ్లాస్లు, మా సుదరించి బహిరంగ ప్రదేశాలకు వెళ్ళాల్సి ఉంటుంది. టైఫా యిన్వర్షాకాలంలో టైఫాయిడ్ జ్వరం కేసులు పెరుగుతాయి. ఇది సాల్మొనెల్లా టైఫి బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఒక వ్యక్తి ము రికి నీరు త్రాగటం మరియు మురికి ఆహారం తినడం ద్వారా లేదా సోకిన వ్యక్తితో పరిచయం ద్వారా టైఫాయిడ్ రావచ్చు. రక్షణ ఇలా..

ఉడికించిన నీరు, ఫిల్టర్ చేసిన నీరు మాత్రమే త్రాగాలి. బయట ఆహారం తినవద్దు. ఆహార పదార్థాలను కప్పి ఉంచండి. ఒక రోజులో 3 నుండి 4 లీటర్ల నీదు త్రాగాలి. 5. పండ్ల రసం, కొబ్బరినీరు, సూప్ వంటి వాటిని ఆహారంలో చేర్చం డి. ఫంగస్ఫంగస్ గాలిలో నివసిస్తుంది, రొట్టెపై బూజు మరి యు చెట్లకొమ్మలపై నలుపు రూపంలో మీరు చూస్తారు. ఈ ఫం గస్మీముక్కు ద్వారా శ్లేష్మంతో కలిసి మీ ముక్కు యొక్క చర్మం లోకి వెళుతుంది. దీని తరువాత, ఈ వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తుంది. ప్రతిదీ పాడు చేస్తుంది మరియు మెదడుకు వెళుతుంది. దీని మరణాల రేటు 50 శాతం. కాబట్టి ఫంగస్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

# శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మతల్లి చెట్టు వద్ద అన్నదానం

## బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : మానవ సేవే మాధవ సేవే అనే మాటను తాను బలంగా విశ్వసిస్తానని బిసి నాయకులు, స్థానిక శ్రీకృష్ణాలయ కమిటీ ఛైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో టూ టౌన్ బైపాస్ వద్ద గల శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మతల్లి చెట్టు వద్ద ఆదివారం దాదాపు 400 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ దాదాపు గత 3 సంవత్సరాలగా పట్టణంలోని పేదలు, వివిధ పనుల కోసం వ్యాపార కేంద్రమైన ప్రొద్దుటూరు కు విచ్చేసే చుట్టు ప్రక్కల ప్రాంతాల వారికి ప్రతి శనివారం, పౌర్ణమి రోజు అన్నదానం నిర్వహిస్తూ ఎందరికో సహాయం చేయడం ఆనందకరమని వివరించారు. ఈ సందర్భంగా బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవే అనే నానుడిని తాను బలంగా విశ్వసిస్తానని, అందుకే తన శక్తికొలది ప్రజలకు సహాయం చేసి, భగవంతుని కృపకు పాత్రుడిని అయ్యేందుకు, ఎక్కువ మందికి సేవ చేసేందుకే అన్నదానాన్ని ఎంచుకున్నానని వివరించారు. తన తండ్రి సూచన మేరకు ప్రారంభించిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, పట్టణ సీమాంధ్ర సంక్షేమ సంఘం ట్రెజరర్ రామచంద్ర రాజు, టంగుటూరు గోపాల్ యాదవ్, బంగి శివప్రసాద్, సీతంపల్లి రమణ, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, ఈశ్వర్ రెడ్డి, ఏసు నాథ్ రెడ్డి, నేలటూరు సంజీవ రాయుడు యాదవ్, టైలర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దు శివ కిరణ్



కలసపాడు, మేజర్న్యూస్: కలసపాడు మండలంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ము ఫతేపూర్ జిల్లా కరోలి గ్రామం నుండి తల్లిదండ్రులు గ్రామస్తుల ఆశీర్వా దంతో బయలుదేరి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చెప్పులు లేకుండా జాతీయ జెండా భుజాన వేసుకొని పాదయాత్ర చేస్తూ 15032 కిలోమీటర్లు వరకు ఇప్పటికీ పాదయాత్ర చేశామన్నారు వారికి కలసపాడు శివారులో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు పిరారెడ్డి రామకోటి పెద్దయ్య బోరు బాలుడు రామలక్షుమయ్య శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికారు పాదయాత్ర చేసే శివకిరణ్ కి పూలమాలవేసి ఘనంగా సత్కరించిన బోరు బాలుడు మిత్రులు దేశం సుభిక్షంగా ఉండాలి స్వాతంత్ర్య సమరయో ధులు దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులకు చెట్టు నాటి నివాళులర్పి స్తూ వస్తున్నామన్నారు మాటలు చెప్పడం కంటే ఒక చెట్టు నాటడం వల్ల వారికి నిజమైన నివాళి అర్పించినట్లు ఉంటుందన్నారు యువత అభద్రతాభావం నుం డి విడనాడాలన్నారు యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండాల న్నారు ప్రస్తుతం ఉపయోగపడవు అని తెలిసినా ఉపయోగపడని వాటికోసం ఎగబడుతున్నారన్నారు అవి తాత్కాలికము మాత్రమే అన్నారు 15032 కిలో మీటర్ల పాదయాత్ర వరకు నాకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన వారు ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ బిజెపి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ప్రజలు దేశ సేవకులు జనహిత సమరసత వారు ఉన్నారని తెలిపారు వారికి ప్రత్యేకమైన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు అలాగే సహాయం చేసేవారు భోజన వసతి ఉండడానికి సౌకర్యం కల్పించి నన్ను ముందుకు సాగనంపాలని ఆయన కోరారు.

# కాశీరెడ్డికి వైవీయూ డాక్టరేట్



కడప వైవీయూ మేజర్న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం ఫిజిక్స్ శాఖ పరిశోధకులు ఎ.సి. కాశీరెడ్డికి వైవీయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. వైవీయు ఫిజిక్స్ ప్రొఫెసర్ వై.పి.వెంకటసుబ్బయ్య పర్యవేక్షణలో " స్టడీస్ ఆన్ థర్డ్ జనరేషన్ సోలార్ సెల్స్ డెవలప్మెంట్ అఫ్ ప్లాటినం ఫ్రీ అండ్ కాస్ట్ ఎఫెక్టివ్ కౌంటర్ ఎలక్ట్రోడ్స్ ఫర్ డిసెన్సిటైజ్డ్ సోలా ర్ సెల్స్" అనే అశంపై ఆయన చేసిన పరిశోధ నకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వైవీయూ పరీ క్షల నిర్వహణాధికారి ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. కాశిరెడ్డి రాసిన పరి శోధన వ్యాసాలు పలు జర్నల్స్లో ప్రచురితమయ్యాయి. జాతీయ సరస్సులు పరిశోధన పత్రాలు సమర్పించారు. వైవియూలో కాశిరెడ్డి 2008 సంవత్సరం 4 వతేదీ నుంచి విశ్వవిద్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్గా పని చేస్తున్నారు. కాశిరెడ్డి చిత్తూరు జిల్లా అరిమాకుల పల్లెకి చెందినవారు. వైవియూ ఉప కులపతి ఆచార్య కే.కృష్ణారెడ్డి, కుల సచివులు ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి, భౌతికశాస్త్ర శాఖ అసోసియేట్ ప్రొఫెసర్లు డా. వెంకట్రామ్, డాక్టర్ రాఘ వేంద్ర, కన్సల్టెంట్లు గురు భాస్కర్, సుస్మిత, లక్ష్మీ ప్రియాంక, పరిశోధకులు, విద్యార్థులు పరిశోధకుడు కాశిరెడ్డి అభినందించారు.

# రికార్డులు లేని వాహనాలకు జరిమానా



సుండుపల్లి మేజర్ న్యూస్ : వాహనదారులు నియమ నిబంధనలు తప్పక పాటించాలని లేనిన క్షం లో జరి మానాలు, మరియు శిక్షలకు గురికావలసి వస్తుం దని సుండుపల్లె ఎస్ఐ ఎస్ఎంకె హుస్సేన్ తెలిపారు. అన్నమయ్య జిల్లా చుండుపల్లి మండలం తిమ్మసముద్రం ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రికార్డులు సరిగా లేని వాహనదారులకు ఆయన జరిమానాలు విధించారు. వాహనాల యొక్క రికార్డులు తప్పనిసరిగా వాహనాలలోనే ఉంచుకోవాలని, హెల్మెట్ లేని ప్రయాణం నేరమని ఆయన తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణం లో గురుపౌర్ణమి పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని సాయిబాబా, దత్తాత్రేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి ఆలయాల్లో బాబాను దర్శించుకునేందకు భక్తులు బారులు తీరారు.

**వైఎంఆర్ కాలనీ....**

వైఎంఆర్ కాలనీలోని సాయిబాబా ఆలయంలో బాబా విగ్రహానికి పంచామృతాభిషేకం, గోక్షీరాభిషేకం, నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులు సామూహిక సాయిసత్యవ్రతాలను భక్తి శ్రద్ధలతో ఆచరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో...**

అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో గణపతి నవగ్రహ, చండీ హోమాలను నిర్వహించి వేదపాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరశర్మ పూర్ణాహుతి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**వసంతపేటలో...**

వసంతపేటలోని సాయిబాబా ఆలయంలో బాబాను గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు.

**దొరసానిపల్లెలో...**

మండల పరిధి దొరసానిపల్లెలోని శ్రీ షిర్డీసాయిబాబ ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేకువజామున సాయిబాబ మూలవిరాట్కు విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా గజమాలలతో కొండగుహల మధ్య అశ్వాల సెట్టింగ్లతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబను దర్శించి కాయాకర్పూరాలను సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వినియోగం చేశారు. ఆలయ చైర్మన్ కుడుముల ప్రభాకర్రెడ్డి, వైస్ చైర్మన్ మార్తల మునిరెడ్డి, కమిటీ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**దత్తాత్రేయ స్వామి ఆలయంలో...**

స్థానిక శివాలయం సమీపంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్తాత్రేయ స్వామి, అనఘాదేవి మూలవిరాట్టులకు బాబా విగ్రహానికి పంచామృతాభిషేకం, గోక్షీరాభిషేకం, నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో శోభాయమానంగా అలంకరించారు.

**శ్రీ కృష్ణ గీతాశ్రమంలో...**

శ్రీ కృష్ణ గీతాశ్రమంలో గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ కృష్ణునికి విశేష పూజాకార్యక్రమాలతో పాటు భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది.

**సత్యనారాయణ స్వామి ఆలయంలో...**

వైఎంఆర్ కాలనీలోని దత్తపీఠంలో యోగిరాజ వల్లభ దత్తాత్రేయస్వామికి విశేష పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం లోకకళ్యాణార్థం అనఘాదేవి. దత్తాత్రేయస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు.

# బండలాగుడు పోటీలు ప్రారంభించిన వేముల జెట్పీటీసీ బయపు రెడ్డి




వేముల మేజర్ న్యూస్ ::ు వేముల మండలం లోని స్థానిక భూమయ్యాగారిపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి రాష్ట్రస్థాయి సీనియర్స్ విభాగం ఒంగోలు జాతి వృషభ రాజములచే బండలాగుడు పోటీలను వేముల జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి, వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భంగా రాష్ట్రస్థాయి సీనియర్స్ విభాగం ఒంగోలు జాతి వృషభ రాజములచే బండలాగుడు పోటీలను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అని అన్నారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంచి సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. అంతకుముందు వీరు గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించి,దర్శనం చేసుకున్నారు. అనంతరం సాయంకాలం జెడ్పిటిసి కోకటం వెంకట భయపు రెడ్డి ఆధ్వర్యంలో బండలాగుడు పోటీల లో మొదటి స్థానం వచ్చినటువంటి వై.పి.ఆర్.బుల్స్ ఏల్పులప్రసన్న రెడ్డి రంగారెడ్డి జిల్లా కి చెందిన ఏద్దులకు ఒక లక్ష, రెండవ బహుమతి అనంతపురం జిల్లా ఏ నారాయణ పురం కి చెందిన షేక్ మహబూబ్ భాష కి చెందిన ఎద్దుల కి 80000, మూడో బహుమతి నంద్యాల జిల్లా పి ఆర్ పల్లి యం నాగయ్య కి చెందిన ఎద్దులకు 60000, నాలుగో బహుమతి కడప జిల్లా మైదుకూరు టౌన్ కుర్ర వెంకటేష్ యాదవ్ కి చెందిన కే. వి ఎస్ ఏద్దుల కి 50000, ఐదో బహుమతి గుంటూరు జిల్లా కుంచనపల్లి కి చెందిన పులగం త్రిశన్నారెడ్డి కి చెందిన ఎద్దులకి 40000, ఆరో బహుమతి అనంతపురం జిల్లా తాడిపత్రి కి చెందిన రమేష్ బాబుకి చెందిన ఎద్దులకి 30000, ఏడవ బహుమతి కడప జిల్లా పులివెందుల కి చెందిన మెట్ కి చెందిన ఎద్దుల కి 20000 ,ఎనిమిదో బహుమతి కడపజిల్లా వేముల మండలం రంగోరిపల్లి కిచెందిన ములే రామాంజనేయ రెడ్డి ఎద్దులకి పది వేలు,అలాగే 9,10 బహుమతులను కూడా అందించారు.అంతే కాకుండా బండ లాగుడు పోటీ లో పాల్గొన్న ప్రతి వృషభ రాజములకు కన్సొలేషన్ బహుమతులను మాజీ ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి శ్రీ రామి రెడ్డి అందజేశారు, అంతక ముందు ఉదయం 11 గంటల నుంచి వేలాదిమంది పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వేముల మండల ఎన్నికల పరిశీలకులు లింగాల రామ లింగా రెడ్డి, వేముల ఎంపీపీ భర్త చల్లా వెంకట నారాయణ,మాజీ పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,వేంపల్లిజెట్పీటీసీ రవిరెడ్డి ,మాజీ జెడ్పీటీసీ రాజ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీరామి రెడ్డి,మల్ రెడ్డి,చంద్ర రెడ్డి,సర్పంచ్ కిట్టయ్య,మధు రెడ్డి,నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు పాల్గొన్నారు

# శాకంబరీ అలంకరణలో బాల త్రిపుర సుందరి దేవి



జమ్మలమడుగు: మేజం న్యూస్ : మండల పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కన్యతీర్థంలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ శివనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆషాడ మాస శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆకు కూరలు, కూరగాయలు, పండ్లతో వివిధ ఆకారాల్లో దండలు వేసి అమ్మవారిని శాఖంబరిగా అలంకరించారు. ఆలయ అర్చకులు హరిహరనాథ శర్మ ఆలయాన్ని, ప్రాంగణాలను, అమ్మవారి మూల విరాట్, పూజా విగ్రహాలను అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణమంతా ఆకుకూరలు, కూరగాయలతో అలంకరించిన తీరు వన దేవతను తలపించింది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలివచ్చారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ నూతన కార్యాలయం ప్రారంభం

మదనపల్లె, మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఘనంగా ప్రారంభించారు.మదనపల్లి – చెంబకూర్ రోడ్డు బోయవీధి నందు గల రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ రాష్ట్ర నూతన కార్యాలయాన్ని రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి విఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాల్మీకి కుల పెద్దలు, వాల్మీకి బంధుమిత్రులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నమ్మితే ప్రాణాలు ఇవ్వడానికైనా వెనుకాడని కులం ఏదైనా ఉందంటే అది వాల్మీకుల కులమేనన్నారు. కార్యక్రమంలో రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు గంగరాజు, రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్రఅధ్యక్షులు విజయ్మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు, రాష్ట్ర యువత అధ్యక్షులు శ్రీనివాసులు,వాల్మీకి మహ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సుదర్శనబాబు, బీసీ సంఘ నాయకుడు కృష్ణప్ప, శేఖర్, నాని, బాలు, మేకలబాబు, డ్యాన్స్రెడ్డెప్ప, పురుషోత్తం వాల్మీకి కుల పెద్దలు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**- అధ్యక్ష,కార్యదర్శులుగా ఎస్.ముబారక్,ఎస్.వాసు**



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లె మున్సిపల్ కాంట్రాక్టర్ అండ్ ఔట్ సోర్సింగ్ డైలీవేజెస్ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్. ముబారక్, ఎస్.వా సులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం స్థానిక చలపతిరావు కాలనీ లోని యూనియన్ ఆఫీస్ నందు జరిగిన పారిశుధ్య కార్మి కుల సమావేశంలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ డైలీ వేజెస్ పర్మనెంట్ కార్మికులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలను ఎమ్మెల్యే షాజహాన్ బాషా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కరించుకుందామన్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లా డుతూ కార్మికుల సమస్య ఏదైనా సరే పరిష్కరించడంలో చొరవ చూపు తామని, అధికారులు,నాయకులతో సత్సంబంధాలు ఏర్పరచుకొని కార్మికులకు ఉన్న న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించడంలో ముందుండి పోరాటం చేస్తామని కార్యక్రమంలో మున్సిపల్ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సంజీవయ్య నాయకులు శీన శ్రీనివాసులు పోతులప్ప పర్మినెంట్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ డైలీ వేజెస్ కార్మికులు పాల్గొన్నారు.